


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 115, పేజీలు - 08

శనివారం, జూలై 15, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# బీజేపీ గట్టునుంటావా.?
# కాంగ్రెస్ గట్టునుంటావా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. ఎజెండాలు సిద్ధం చేసుకుంటున్నాయి. అధికార బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడతామంటుంటే బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని అధికార పార్టీని గద్దె దించుతామని పేర్కొంటున్నారు. ఒక దశలో కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టి బీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయం అనేలా తెలంగాణలో పరిస్థితులు మారిపోయాయి. మూడేళ్లుగా వచ్చిన ఊపు మొత్తం కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత క్రమంగా పడిపోతూ వస్తోంది. చేరికలు ఆగిపోయాయి. మరోవైపు కాంగ్రెస్ తరహా పరిస్థితి బీజేపీలో ఏర్పడింది. ఎవరికి వారు ప్రెస్‌మీట్లు పెట్టడం.. అధ్యక్షుడి మార్చాలని అధిష్టానంపై ఒత్తిడి తేవడం. సొంత పార్టీ నేతలపై విమర్శలు చేయడం వంటి ఘటనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పడిపోయిన గ్రాఫ్‌ను మళ్లీ నిలపెట్టేందుకు తెలంగాణలో పార్టీకి మళ్లీ ఊపు తెచ్చేందుకు అధిష్టానం చర్యలు చేపట్టింది. నూతన అధ్యక్షుడిని నియమించింది. కొత్త ఇన్‌చార్జీలను నియమించింది. అయినా, బీజేపీలో కొంతమంది నేతలు పక్కచూపులు చూస్తున్నారు.

**బీఆర్ఎస్ తో దోస్తీపై అనుమానాలు**

బీజేపీతో ఢీ అంటే ఢీ అన్న బీఆర్ఎస్ ఇప్పుడు ఒక్క మాట అనడం లేదు. ప్రధాని నరేంద్రమోదీ వచ్చి కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని తిట్టిపోయినా కేసీఆర్, కేటీఆర్, కవిత మౌనంగా ఉన్నారు. కొంతమంది విమర్శించినా అవి పెద్దగా లెక్కలోకి రావు. ఇక బీజేపీ కూడా బీఆర్ఎస్‌పై మెతక వైకరి అవలంబిస్తోందన్న అనుమానాలు సొంత పార్టీలోనే వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేసీఆర్‌ను దెబ్బకొట్టాలని బీజేపీలో చేరిన నేతలు ఇప్పుడు పార్టీ వీడేందుకు సమాయత్తమవుతున్నారు.

**మోదీ విమర్శలతో పునరాలోచన**

మరోవైపు ఇటీవల వరంగల్‌కు

మిగతా 7లో

# అనుకున్నది సాధించిన అజిత్



ముంబై (ప్రశ్న న్యూస్) మహారాష్ట్రలో ఎట్టకేలకు కొత్త మంత్రుల శాఖల కేటాయింపు పూర్తయింది. శాఖల కోసం పట్టుబట్టిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తిరుగుబాటు నేత, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్.. పట్టుబట్టి మరీ అనుకున్నది సాధించారు. కీలక శాఖలను

7లో

## రేవంత్ 'కరెంట్' కామెంట్లపై
# రంగంలోకి కాంగ్రెస్ హైకమాండ్

- కమీషన్ల కోసం బీఆర్ఎస్ 24 గంటల ఉచిత కరెంట్ నినాదాన్ని తెచ్చిందన్న రేవంత్
- రైతులకు 8 గంటలు నిరంతర విద్యుత్ సరిపోతుందనడంపై దుమారం
- రాష్ట్ర పార్టీని ఇరకాటంలోకి నెట్టిన రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఖమ్మంలో రాహుల్ గాంధీ సభ సక్సెస్ తర్వాత జోష్ లో ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో కాస్త ఇరకాటంలో పడింది. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ 'కరెంట్' షాక్ ఇద్దామని అనుకుంటే దానికే ఆ షాక్ తగిలినంత పనైంది. అమెరికాలో ఓ కార్యక్రమంలో టీపీసీసీ రేవంత్ రెడ్డి ఉచిత కరెంట్ గురించి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయంలో పెనుదుమారాన్ని రేపాయి. కమీషన్ల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ నినాదాన్ని తెచ్చిందని, రైతులకు 8 గంటలు నిరంతర విద్యుత్ అందిస్తే చాలని రేవంత్ చేసిన వ్యాఖ్యలు ఆయనకే షాక్ ఇచ్చాయి. రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు

7లో

## నువ్వు దొంగవు
# కొంపలు అంటిస్తావు



- తణుకులో వారాహి విజయ యాత్ర సభ

- వాడీవేడిగా పవన్ కల్యాణ్ ప్రసంగం
- జగన్ కొంపలంటిస్తే పవన్ గుండెలంటిస్తారని వ్యాఖ్యలు
- జగన్ అంటూ ఏకవచనంలో సంబోధిస్తూ పవన్ విమర్శలు
- నువ్వు దొంగవి జగన్, అందుకే నిన్ను జగ్గుభాయ్ అంటామని వెల్లడి
- వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోకపోతే జగ్గు అని పిలుస్తానని స్పష్టీకరణ
- తణుకు సభ ద్వారా వాలంటీర్లకు క్లారిటీ ఇచ్చిన పవన్ కల్యాణ్

మిగతా 7లో



## ఏపీలో ఇసుక
# తవ్వకాలపై నిషేధం

- సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఇసుక తవ్వకాల విషయంలో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. అక్రమంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలపై గతంలో వచ్చిన ఫిర్యాదులను విచారించిన జాతీయ హరిత ట్రైబ్యునల్ వీటిపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. వీటిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఏపీ ప్రభుత్వానికి ఊరట దక్కలేదు. ఎన్జీటీ ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో ఏపీలో ఇసుక తవ్వకాలు నిలిచిపోనున్నాయి. ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలపై గతేడాది మార్చి 23న ఎన్జీటీ నిషేధం విధించింది. దీన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ సంజయ్ కరోల్

7లో

# కాంగ్రెస్ నేతలు కరెంటు తీగలు పట్టుకోండి

- హరీశ్ రావు సెటైర్లు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ నేతలు నేరుగా వెళ్లి కరెంటు తీగల్ని పట్టుకుంటే.. రాష్ట్రంలో కరెంట్ వస్తుందో లేదో తెలుస్తుందని మంత్రి హరీష్ రావు కామెంట్లు చేశారు. గతంలో కాంగ్రెస్ పాలన ఎలా ఉందో, మరోసారి అధికారంలోకి వస్తే పాత తరహా పాలన తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పకనే చెబుతున్నారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ పై ఒక్కొక్కరూ ఒక్కోలా కామెంట్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 గంటలు సరిపోతుందని ఒకరు అంటే, 8 గంటలు చాలని మరొకరి చెబుతున్నారని వివరించారు. అలాగే

7లో

## సుఖేష్‌కు
# కేటీఆర్ వార్నింగ్

- మరో సంచలన లేఖ విడుదల చేసిన సుఖేష్ చంద్రశేఖర్
- కవితతో పాటు కేటీఆర్ పేరును కూడా చేర్చిన సుఖేష్
- సుఖేష్ లేఖపై ఘాటుగా స్పందించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మనీలాండరింగ్ కేసులో నిందితునిగా ఉన్న సుఖేష్ చంద్రశేఖర్ తీహార్ జైలు నుంచి లెటర్లు విడుదల చేసే పర్వాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉన్నాడు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఎదుర్కొని విచారణకు కూడా హాజరైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురించి సంచలన విషయాలు వెల్లడిస్తూ సుఖేష్ చంద్రశేఖర్ లేఖలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే.. ఇప్పుడు మరోసారి తీహార్ జైలు నుంచి సంచలన లేఖను విడుద చేశారు. ఈసారి కేవలం కవిత మీదే కాకుండా.. ఆమె అన్న మంత్రి కేటీఆర్‌పై కూడా ఆరోపణలు చేశారు. కవిత, కేటీఆర్ కలిసి

7లో

## నింగిలోకి
# చంద్రయాన్ 3

- నిప్పులు చిమ్ముతు జాబిల్లి వైపు



**శ్రీహరికోట (ప్రశ్న న్యూస్)** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఇస్రో మరో ఘనతను సాధించింది. చంద్రయాన్ 3 రాకెట్‌ను నింగిలోకి పంపించింది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోటలో గల సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన సంస్థ నుంచి నిప్పులు చిమ్ముకుంటూ నింగివైపు దూసుకెళ్లింది ఈ రాకెట్. ఆగస్టు 23 లేదా 24 తేదీల్లో చంద్రుడిపై ల్యాండ్ అవుతుంది. చందమామ దక్షిణ ధృవం వద్ద ల్యాండ్ అవుతుంది. 2019లో చేపట్టిన చంద్రయాన్ 2 ప్రయోగం విఫలమైన నేపథ్యంలో- ఈ మూన్ మిషన్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది ఇస్రో. దీన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లనూ చేసింది. వారి అంచనాలకు అనుగుణంగా ప్రారంభం దశలో రాకెట్ ప్రయాణం.. సవ్యంగా సాగింది. దశలవారీగా అన్ని రాకెట్ నుంచి విడిపడినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. చంద్రయాన్-3లో

7లో

## వైఎస్ అవినాష్ రెడ్డికి
# సీబీఐ కోర్టు సమన్లు

- ఎనిమిదో నిందితుడిగా చేర్చిన సీబీఐ
- అవినాశ్ రెడ్డి ప్రమేయంపై చివరి ఛార్జిషీట్‌లో సీబీఐ అభియోగాలు
- ఆగస్ట్ 14న హాజరు కావాలని పేర్కొన్న కోర్టు
- జైల్లో ఉన్న నిందితులంతా విచారణకు హాజరు




హైదరాబాద్ / అమరావతి (ప్రశ్న న్యూస్) మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి హైదరాబాద్ సీబీఐ కోర్టు ఇవాళ సమన్లు జారీ చేసింది. ఈ కేసులో ఎనిమిదో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డిని ఆగస్టు 14న తమ ముందు హాజరు కావాలని సమన్లలో కోర్టు సూచించింది. ఈ మేరకు సీబీఐకి కూడా కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పటివరకూ సీబీఐ విచారణకు హాజరైన అవినాష్ రెడ్డి తొలిసారి సీబీఐ కోర్టు ముందు హాజరుకాబోతున్నారు. వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కు సుప్రీంకోర్టు గత నెల 30 వరకూ గడువు విధించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సీబీఐ కోర్టులో సీబీఐ అదే రోజు అదనపు ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో తొలిసారి వైఎస్ అవినాష్ రెడ్డిని ఏ8గా చేర్చింది.

7లో

# తెలంగాణ ఎన్నికలకు ఊపందుకున్న ఏర్పాట్లు

- రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి




**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల నియామకాన్ని ఖరారు చేసింది. ఓటర్ల జాబితాలో ఏవైనా లోపాలను సరిదిద్దడానికి ఎన్నికల సంఘం ప్రయత్నాలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల ల జాబితాను తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ విడుదల చేశారు.తెలంగాణ సీఈవో సమర్పించిన జాబితా ఆధారంగా రిటర్నింగ్ అధికారుల నియామకాన్ని

7లో

## నూతన గ్రామ పంచాయతీ
# భవనాలకు ముగ్గు పోసిన ఎంపీ ఓ



**వాజేడు (ప్రశ్న న్యూస్)** వాజేడు మండలంలోని కొత్త గ్రామపంచాయతీలకు ముగ్గు పోసిన ఎంపీ ఓ పరిపాలనను ప్రజలకు చెరువలోకి తీసుకోచ్చేందుకే కొత్త గ్రామ పంచాయతీల కు శుక్రవారం మండల పరిషత్ ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శి పూసూరు, కొంగాల, చీకుపల్లి, అయ్యవారిపేట, టేకులగూడెం, గ్రామ పంచాయతీలలో నూతన గ్రామపంచాయతీ భవనాలకు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా మండల పంచాయతి ఎంపీ ఓ శ్రీకాంత్ నాయుడు మాట్లాడుతూ.. స్వయం పాలన ఉన్నప్పుడే స్వేచ్ఛ ఉంటుందని దృఢంగా విశ్వసించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని తీసుకోచ్చినట్లుగానే ఎక్కడి ప్రజలకు అక్కడే స్వపరిపాలనను అందించాలన్న ఉద్దేశంతో కొత్త గ్రామ పంచాయితీ భవనాలకు రూ 20/లక్షలతో నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఐకమత్యంతో గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీకాంత్ నాయుడు, ఐటీడీఏ ఏఈ లక్ష్మణ్, సర్పంచ్ మడకం బెనిని, టేకులగూడెం సర్పంచ్, కార్యదర్శి వినోద, కార్యదర్శి వేణు, కార్యదర్శి శ్రీకాంత్ దొర, కార్యదర్శి నరేష్, కార్యదర్శి వేణు, వీఆర్ఏలు అనూష, శ్రీలక్ష్మి, తిరుపతమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని మంత్రి మల్లారెడ్డికి ఆహ్వానం





కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) బాచుపల్లి మండల పరిధి, శ్రీ సాయి నగర్ సమీపంలోని ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్స్ అపార్ట్మెంట్స్ వద్ద గల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో ఆదివారం బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు బొల్లమల్ల నర్సింగ్ రావు గీత దంపతులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొనాలని మంత్రిని కోరినట్లు నర్సింగ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూప, లక్ష్మి, కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు

- ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిగా
- కష్టాలు తెలుసుకొని మరీ స్పందించే గుణం
- ఎక్కడున్నా.. సమస్య ఏదైనా వెంటనే పరిష్కారం
- వందలాది మందికి సాయం
- పేదల హృదయాల్లో చెరగని ముద్ర
- కంకణాల సత్య వరప్రసాదరావు



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** పేదలకు సాయం చేయడం ,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ఆయన నైజం. కష్టం వచ్చిందంటే అన్న అంటే చాలు అక్కున చేర్చుకొని వారి సాధక బాధలు తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందించడం వారి కష్టాలలో పాలుపంచుకోవడం సేవాభావంతో ముందుకెళ్లి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిరంతరం ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం చేస్తున్న తన సంపాదనలో కొంత పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న సేవ మూర్తి కంకణాల రామ్మోహన్ రావునాయుడుతనయుడు కంకణాల సత్య వరప్రసాదరావు తో" ప్రజా ప్రశ్న ప్రతినిధి" ముచ్చటించారు . సమాజంలో పేదరికం ఆకలి, చావులు, నిరుద్యోగం, ప్రజలను పట్టుపీడిస్తున్న సమస్యలు ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఆర్థిక సమస్యలు తిండి గింజలు లేని వారు ఎంతోమంది అభాగ్యులు ఆకలితో అలమటిస్తూ ఉంటారు . కృష్ణాజిల్లా మంగళగిరి కి చెందిన కంకణాల రామ్మోహన్ రావు ఓజిలి లో స్థిరపడి పొగాకు పండించేవారు. 70 ఏళ్ల క్రితం. ఓజిలిలో స్థిర నివాసం ఏర్పరచుకొని దాదాపు 50 గ్రామాలకు పైగా అప్పట్లో ప్రజలకు తాను చేస్తున్న పొగాకు సాగులో 50 గ్రామాల ప్రజలు పైగా ఉపాధి కల్పించి కష్టకాలంలో ఆ కుటుంబాలకు బాసటగా నిలిచారు. రాజకీయాల్లోకి వెళ్లి పేదలు పడుతున్న కష్టాలను చూసి ఆయన సొంత భూములు అమ్మి పేద ప్రజలకు సాయం చేస్తూ,వివాహం చేసుకునే దంపతులకుమంగళ సూత్రాలు, వివాహానికి కావాల్సిన సామాగ్రి ,కొంత నగదు ,సహాయం చేసి కొన్ని వందల కుటుంబాలకు చేయూతనిచ్చారు. అదే వరవడిని ఆయన తనయుడు కంకణాల సత్య వరప్రసాదరావు తండ్రి అనుసరించిన బాటలో పయనిస్తూ ఎంతోమంది పేదలకు ఆర్థిక సహాయం చేస్తూ వారికి ఆకలి అన్నా వారికి అన్నం పెడుతూ అక్కున చేర్చుకుని ఆపదలో ఉన్న వారిని నేనున్నాను అంటూ చేయూతనందించి పేదల కష్టాలు తీరుస్తున్నారు. ఆయన చేసిన సహాయం అంగు ఆర్భాటం లేకుండా తాను చేసిన సాయం పేదలు గుర్తుపెట్టుకుంటే చాలు అన్న ధోరణిలో ఎన్ని అడ్డంకులు ఎదురైన ఆయన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా మండల ప్రజలకు పేదల పాలిట ఆపద్బాంధవుడిగా విరాజల్లుతున్నారు. ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి..! అని అభ్యర్థిస్తే సా యం చేసేవారు కొందరైతే కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చా లు అలాంటి అభాగ్యులకు అండగా నిలుస్తూ కొండంత ధైర్యం నింపుతున్నారు. తనకు నేరుగా సమస్య విన్నవించినా.. లేదా సామాజిక మాధ్యమాల్లో ఆయన దృష్టికి వెళ్లినా తక్షణం స్పందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. ఎక్కడి నుంచైనా ఆపదలో ఉన్న నిరుపేదలకు సాయం చేస్తున్నారు. నలుగురికి ఉపయోగపడే మంచిపని చేయాలని పరితపించే ఆయన ఎంతోమందికి ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయాల్లో ఎంతో మందికి సాయమందిస్తూ, ఆపద్బాంధవుడవుతున్నారు విద్య, వైద్యం, ఆర్థిక,ఇలా సమస్య ఏదైనా తక్షణమే స్పందిస్తున్నారు. ఓజిలి మండలం లో కంకణాల రామ్మోహన్ రావు కుటుంబం ఎంతో మంది హృదయాల్లో చెదరని ముద్ర వేసుకుంది. నేను నా కుటుంబం బాగుంటే చాలు అనుకునే ఈ రోజులలో ఓ మంచి మనసుతో సమాజ సేవలో తరిస్తున్నారు. చిన్న వయసులోనే పెద్ద మనసు తో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. పేద విద్యార్థులకు, వృద్ధులకు, మహిళలకు, మంచి మనసుతో సాయి మందిస్తూ నేటి సమాజానికి యువతకు ఆదర్శం గా నిలుస్తున్నారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కనీసం పత్రికల్లో కూడా రాయించుకోరు తాను చేసిన సహాయం పబ్లిసిటీ అవసరం లేదని పేదలు గుర్తుపెట్టుకుంటే చాలని" ప్రజా ప్రశ్న" ప్రతినిధితో ముందు అభిప్రాయపడ్డారు.

# దళితుల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు





**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన షెడ్యూల్డ్ కులాల సంక్షేమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు దాసి నాగరాజు ప్రభుత్వ తీరును ఖండించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా పిలుపు మేరకు శుక్రవారం నిజాంపేట్ కార్పొరేషన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంకి రాము ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ బావర్చి సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎన్.ఎం.సీ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ తో కలిసి దాసి నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా దాసి నాగరాజు మాట్లాడుతూ కెసిఆర్ కళ్ళబొల్లి మాటలతో తెలంగాణలో ఉన్న సుమారు 70 లక్షల దళిత సమాజాన్ని ఎన్నికలు వచ్చిన ప్రతి సారి మోసం చేస్తున్నారని, నిరక్షరాస్యత ఎక్కువ ఉన్న దళిత సమాజాన్ని మోసం చేయడం సులువు అని ప్రతి సారి తెలంగాణ సమాజాన్ని, ముఖ్యంగా దళిత సమాజాన్ని మోసం చేస్తున్నారని, తొలి దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, పోడు భూములకు పట్టాలు, దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఎస్సీ, ఎస్టి బ్యాక్ లాగ్ పోస్టులు లాంటి అనేక విషయాలు, పధకాలలో నిలువునా మోసం చేశారని ఆరోపించారు. ఈ సారి దళిత సమాజమంతా ఏకమై కేసీఆర్ ప్రభుత్వనికికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపిని ప్రజలు ఆదరించాలని, ఇచ్చిన వాగ్దానాలు మర్చిపోయిన కెసిఆర్ కి మంచి బుద్దిని ప్రసాదించాలని, కలలో వారికి కన్పించి దళితుల అభివృద్ధిని ఆటంకపరచకూడదని కేసీఆర్ ని హెచ్చరించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి స్థానిక బిజెపి నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం అర్హులైన పేద దళితులకు, డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్, దళిత బంధు, చెప్పులు కుట్టే కార్మికులకు నెల నెలా 5 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని నినాదాలు చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రామచంద్ర నాయక్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సైదులు, జిల్లా ఒబీసీ కార్యవర్గ సభ్యులు రంపం కాశీ, ఎన్.ఎం.సీ బిజెపి ప్రధాన కార్యదర్శులు బిక్షపతి యాదవ్, కృష్ణ, కిసాన్ మోర్చా ఎన్.ఎం.సీ అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఎస్టీ మోర్చా ఎన్.ఎం.సీ అధ్యక్షులు అశోక్ నాయక్, వినోద్ నాయక్, సతీష్, మాధవరావు, లక్ష్మయ్య చౌదరి సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కూకుట్ పల్లి కరెంట్ సమస్యలు

## ట్రాన్స్ కో అధికారులు తీర్చేనా..?





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్ ) రాబోయేది కురుక్షేత్రమేనా అంటే అవునని చెప్పకనే చెబుతుంది కూకుట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాట్ హాట్ సమావేశాలు. కూకుట్పల్లి నియోజకవర్గంలో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తూ, అన్ని విషయాల్లో దూకుడు పెంచుతూ, హాట్ హాట్ సమావేశాలతో హీట్ ఎక్కిస్తున్నారు. ఈ నేపధ్యంలో కూకుట్పల్లి నియోజకవర్గంలో అన్ని మౌళిక సమస్యలు పై ఫోకస్ పెడుతూ దఫాలు వారిగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అన్ని డివిజన్లలోను కరెంట్ సమస్యజఠిలంగా మారడంతో తప్పని పరిస్థితుల్లో ట్రాన్స్ కో అధికారులతో నిన్న బోయిన్పల్లి డివిజన్ లో ఉన్న బిఆరెఎస్ పార్టీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి డివిజన్లో విద్యుత్ సరఫరా, రోడ్డు మధ్యలో కరెంట్ స్తంభాలు,ఊయలులా విద్యుత్ తీగలు, కొన్ని చోట్ల ఐరెన్ స్థంబాలు కాలం చెల్లినవి ఇలా ఒకటేంది మరెన్నో ఇబ్బందులుప్రజలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ట్రాన్స్ కో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో చర్చించారు. కూకుట్పల్లి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న డివిజన్ అధికారులతో వారి వారి ప్రాంతంలో ప్రజల ఫిర్యాదులుప్రామాణికంగా తీసుకుని సమస్యను వెంటనే పరిష్కరిస్తేఫలితాలు అద్భుతంగా ఉంటాయని, అదిగాక కొన్ని చోట్ల విద్యుత్ లైన్లు, దెబ్బ తిన్న విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించే వాటిస్థానాంలోనూతన కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, అలాగే కరెంట్ సమస్యలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని సమావేశంలోట్రాన్స్ కో ఉన్నత అధికారులనుఎంకేఆర్ కోరారు. కూకుట్పల్లినియోజకవర్గం లో (సూక్ష్మ) చిన్న , మధ్య తరహా పరిశ్రమలు, ఇతరేత్ర వ్యాపారాలు కొనసాగుతూ ఎంతోమంది జీవనోపాధిని కల్పిస్తున్న భాగ్యనగరం నేడుప్రపంచ వేదికపై అత్యున్నత మెట్రో నగరాలా జాబితాలో ఒక్కటైనా హైదరాబాద్ కాబట్టి నియోజకవర్గంలో పవర్ ప్రాబ్లమ్స్ రాకూడదు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. అలాగే వాతవరణం శాఖ తెలియజేసి నట్లు రేపు రాబోయే రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని , నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని , ట్రాన్స్ ఫార్మర్లుకు కంచె లేకుండా కొన్ని చోట్ల కన్పిస్తున్నాయి,పొరపాటునచిన్నపిల్లలు అటుగా వెళ్తే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి అలాంటి వాటిపై ఫోకస్ పెంచాలి అని అధికారులకు సూచనలు చేసినా కృష్ణారావు.

నగరంలో ఉన్న ఇరవై నాలుగు నియోజకవర్గాల్లో మోడల్ నియోజకవర్గంగా కూకుట్పల్లి నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందన్నారుఎంకేఆర్.సిఎం కేసిఆర్ సంకల్ప బలంతో తెలంగాణ రాష్ట్రం లో24 గంటలు విద్యుత్తును సరఫరా చేస్తున్నాం. విద్యుత్అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్న తెలియజేయాలని, విధులు మరిచి, నిధులు వేట కాకుండా ప్రజలకి నాణ్యమైన విద్యుత్ని సరఫరా చేసి ప్రజల మనస్సు గెలవాలనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తో పాటు కూకుట్పల్లి నియోజకవర్గం డివిజన్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులు
# పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోలబ్ధిదారులకు మజురైన కళ్యాణ లక్ష్మి,సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్ర వారం పంపిణీ చేశారు. 1 కోటి 1 లక్ష పది వేలు విలువచేసే 101 కళ్యాణ లక్ష్మి చెక్కులు, (దాదాపు 15 లక్షల విలువచేసే) సీఎంఆర్ఎఫ్ 46 చెక్కులు ఏఐసీసీ కార్యదర్శి ,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధి దారులు అందుకున్నారు. కళ్యాణ లక్ష్మి సంబంధించి మంథని మండలం (21), రామగిరి(24), ముత్తారం(40),కమాన్ పూర్ (16),మొత్తం 101 కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులకు ఏఐసీసీ కార్యదర్శి, మంథని శాసనసభ్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఆస్పత్రిలో అడ్మిట్ అయి వైద్య ఖర్చుల సాయం కొరకు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు క్యాంప్ కార్యాలయంలో ప్రతిపాదన సమర్పించిన వారికి సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా ఈ రోజు 46 మందికి చెక్కులు మంజూరు కాగా వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్)** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మజురైన కళ్యాణ లక్ష్మి,సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్ర వారం పంపిణీ చేశారు. 1 కోటి 1 లక్ష పది వేలు విలువచేసే 101 కళ్యాణ లక్ష్మి చెక్కులు, (దాదాపు 15 లక్షల విలువచేసే) సీఎంఆర్ఎఫ్ 46 చెక్కులు ఏఐసీసీ కార్యదర్శి ,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధి దారులు అందుకున్నారు. కళ్యాణ లక్ష్మి సంబంధించి మంథని మండలం (21), రామగిరి(24), ముత్తారం(40),కమాన్ పూర్ (16),మొత్తం 101 కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులకు ఏఐసీసీ కార్యదర్శి, మంథని శాసనసభ్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఆస్పత్రిలో అడ్మిట్ అయి వైద్య ఖర్చుల సాయం కొరకు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు క్యాంప్ కార్యాలయంలో ప్రతిపాదన సమర్పించిన వారికి సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా ఈ రోజు 46 మందికి చెక్కులు మంజూరు కాగా వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

# మంథని నడి ఒడ్డున ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్లో అధ్వానంగా వసతులు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్లో పరిసర ప్రాంతాలు పిల్లల రూములు వంటగది అపరిశుభ్రంగా ఉన్నాయి హాస్టల్ కు గేటు ఉన్నప్పటికీ పశువులు లోపలికి వచ్చేసి సంచరిస్తున్నాయి అంతేకాకుండా చెత్తాచెదారంతో అద్వానంగా ఉంది దాదాపుగా 400 మంది పిల్లలు ఈ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారు గత రెండు రోజుల నుండి నీళ్లు లేక హాస్టల్ విద్యార్థులు కష్టాలు పడుతున్నారు పేద పిల్లలు చదువుకునే హాస్టల్ లో వసతులు లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు దీనిపై వెంటనే డీఈవో ఎంఈఓ స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ హాస్టల్లో వసతులు మెరుగుపరచాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు

# సంపాదకీయం

## లా కమిషన్ నిర్ణయంపై ఉత్కంఠ

18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తికి సెక్స్‌కు అనుమతించే హక్కు ఉందా?ముఖ్యంగా భారతదేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న యువతను మేజర్లుగా పరిగణించరు.భారతదేశంలో 1875 భారత మెజారిటీ చట్టం ప్రకారం 18 ఏళ్ల యువకులను మేజర్లుగా పరిగణిస్తారు. దీనితో పాటు వారికి అనేక హక్కులు ఇచ్చారు.రాజ్యాంగంలోని 61వ సవరణలో 18 ఏళ్లు నిండిన యువతకు డ్రైవింగ్ లైసెన్స్ పొందడం, ఓటు హక్కు లాంటివి కల్పించారు.అదే సమయంలో బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం భారతదేశంలో వివాహానికి అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు తప్పనిసరి.అయితే, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా వివాహ వయస్సును పెంచే ఆలోచనలో ఉంది. మరోవైపు సెక్స్ సమ్మతి వయస్సును 18 ఏళ్ల నుంచి తగ్గించాలన్న చర్చ కూడా జోరుగా సాగుతోంది.దీనిపై మధ్యప్రదేశ్, కర్ణాటక హైకోర్టులు తమ వైఖరిని వెల్లడించాయి.అంగీకారంతో కూడిన ప్రేమ సంబంధాలను పోక్సో చట్టం పరిధిలోకి తీసుకురావడంపై భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఆందోళన వ్యక్తంచేశారు.సమ్మతి వయస్సు'పై అభిప్రాయాలు తెలియజేయాలని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖను 'లా కమిషన్' కోరింది.అయితే 'సమ్మతి వయస్సు' తగ్గిస్తే అది పోక్సో చట్టం, మైనర్లకు సంబంధించిన ఇతర చట్టాలను ప్రభావితం చేస్తుందనే అనుమానాలు తలెత్తుతున్నాయి.లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించేందుకు 2012లో పోక్సో చట్టం తీసుకొచ్చారు. ఇందులో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తిని 'మైనర్లు'గా నిర్వచించారు.18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తితో (ఏకాభిప్రాయంతోనైనా) సంబంధం పెట్టుకుంటే, అది నేరం కిందకు వస్తుంది. ఇద్దరూ మైనర్లే అయినప్పటికీ, అదే నిబంధన వర్తిస్తుంది.మహిళల సమ్మతి వయస్సును 16 ఏళ్లకు తగ్గించాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఇటీవల కేంద్రానికి సూచించింది.వాస్తవానికి 2020లో ఓ మైనర్ బాలికపై పదేపదే అత్యాచారం చేసి, ఆమెను గర్భవతిని చేసిన కేసు కోర్టు ముందుకు వచ్చింది. ఈ కేసులో నిందితుడిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పిటిషన్ దాఖలైంది.ఈ సందర్భంగా న్యాయమూర్తి "14 ఏళ్ల బాలుడు లేదా బాలికకు సోషల్ మీడియాపై అవగాహన ఉంటుంది. ఇంటర్‌నెట్ సౌకర్యం కూడా వారికి సులువుగా అందుబాటులో ఉండటంతో పిల్లలు చిన్న వయసులోనే అన్నీ తెలుసుకుంటున్నారు" అని వ్యాఖ్యానించారు.యుక్తవయస్సు కారణంగా అబ్బాయిలు, అమ్మాయిలు ఒకరి పట్ల ఒకరు ఆకర్షితులవుతున్నారని, ఫలితంగా వారు అంగీకారంతో శారీరక సంబంధాలు ఏర్పరుచుకుంటారని కోర్టు అభిప్రాయపడింది."ఎవరికీ అన్యాయం జరగకుండా ఉండేందుకు సెక్స్‌కు సమ్మతి తెలిపే యువతి వయస్సును 18 నుంచి 16 సంవత్సరాలకు తగ్గించాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నా" అని జస్టిస్ కుమార్ అగర్వాల్ తెలిపారు.వయసులోని బాలబాలికల శారీరక, మానసిక వికాసాన్ని పరిశీలిస్తే.. అలాంటి వ్యక్తి తన స్పృహతో తన మేలు కోసం నిర్ణయం తీసుకోవచ్చని అర్థమవుతోంది" అని కోర్టు పేర్కొంది.సాధారణంగా టీనేజ్ అబ్బాయిలు, అమ్మాయిలు స్నేహాన్ని పెంపొందించుకుంటారు. వారు ఆకర్షణ, శారీరక సంబంధాన్ని పెంచుకుంటారు.మరోవైపు ఏకాభిప్రాయ సంబంధాలలో వయస్సు ప్రమాణాలను పునఃపరిశీలించాలని లా కమిషన్‌కు కర్ణాటక హైకోర్టు గత ఏడాది సూచించింది'16 ఏళ్లు పైబడిన మైనర్ బాలికలు అబ్బాయిలతో ప్రేమ'కు సంబంధించిన అనేక క్రిమినల్ కేసులు కోర్టు ముందుకు వస్తున్నాయని ఆ రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ గుర్తుచేసింది.ఈ సందర్భాలలో సదరు అమ్మాయిలతో రిలేషన్ పెట్టుకున్న అబ్బాయిలలో మైనర్లు లేదా కొద్దిరోజుల కిందటే మేజర్లుగా మారిన వారున్నారు.పోక్సో చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు వ్యక్తుల మధ్య జరిగే అన్ని రకాల లైంగిక చర్యలు (మైనర్ల మధ్య సమ్మతి ఉన్నప్పటికీ) నేరంగా పరిగణిస్తారని మీకు తెలుసు. ఈ వ్యక్తుల మధ్య సమ్మతి చెల్లుబాటు కాదని చట్టం చెబుతోంది" అని జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారుఅటువంటి కేసుల్లో న్యాయమూర్తులకు క్లిష్టమైన ప్రశ్నలు ఎదురవడాన్ని చూశాను. ఈ అంశంపై మరింత ఆందోళన వ్యక్తమవుతోంది. కౌమారదశలో ఉన్నవారిపై ఆరోగ్య నిపుణులు చేసిన పరిశోధనలను దృష్టిలో ఉంచుకుని శాసన వ్యవస్థ ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి" అని సూచించారు సీజేఐ.ఈ నేపథ్యంలో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి లా కమిషన్ అభిప్రాయాలు కోరింది. అయితే'సమ్మతి వయస్సు' తగ్గింపుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమ్మతి వయస్సును తగ్గించాలని ఒక పక్క చెబుతుంటే, దాని వల్ల తలెత్తే సమస్యల జాబితా ఎక్కువే ఉంది.ఈ నేపథ్యంలో సమ్మతి వయస్సును తగ్గించాలని హైకోర్టు న్యాయవాది సోనాలి కద్వాసరా అభిప్రాయపడ్డారు.అంగీకరించకపోయినా, మీకు అసౌకర్యంగా ఉన్నా 18 ఏళ్ల కన్నా తక్కువ వయస్సు ఉన్న అబ్బాయిలు, అమ్మాయిలు సెక్స్ చేసుకుంటున్నారన్నది నిజం. దీనికి సంబంధించిన అధికారిక సమాచారం నా దగ్గర లేనప్పటికీ ఇది వాస్తవం. అలాంటి కేసులు చట్టం ముందుకి వచ్చినప్పుడు, కుటుంబాలు గౌరవం పేరుతో అబ్బాయిలపై పోక్సో కేసులు పెట్టడం జరుగుతోంది" అని సోనాలి చెప్పారు.కొన్ని సందర్భాల్లో కుటుంబాలు వివాహానికి అంగీకరిస్తున్నాయి. అయితే చట్టం ప్రకారం శిక్ష మాత్రం మారదు."సమ్మతి వయస్సును 16 సంవత్సరాలకు తగ్గిస్తే, నేను దానిని అంగీకరిస్తా. ఎందుకంటే పోక్సో చట్టానికి ముందు 15 ఏళు నిండిన తర్వాత వివాహం చేసుకుంటే శిక్ష ఉండకపోయేది. కానీ ఖూఆూా చట్టం తీసుకొచ్చిన తర్వాత ఈ నిబంధన రద్దు చేశారు. అటువంటి పరిస్థితిలో నేను కర్ణాటక హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా" అని అన్నారు సోనాలి.ఒక అబ్బాయి, అమ్మాయి శారీరక సంబంధం పెట్టుకుంటే, ఆపై పెళ్లి ఆలోచనను కొనసాగించి, పెళ్లి చేసుకున్న తర్వాత విడిపోతే, అప్పుడు ఏం చేయాలి?"ఈ వయస్సులోని యువతలో హార్మోన్ల మార్పులు ఉన్నాయనేది అంగీకరించాల్సిన విషయమే. దీని కారణంగా అమ్మాయిలు గర్భవతి అయినప్పుడు శారీరక ప్రభావాలు, ఆ తర్వాత వచ్చే సమస్యలు మానసికంగా ప్రభావం చూపుతాయి. ఒకవేళ బిడ్డను కంటే చట్టవిరుద్ధంగా పిలుస్తారు. అది సామాజికంగా ప్రభావాన్ని చూపుతుంది" అని సత్యం సింగ్ అన్నారు.భారతదేశంలో ఈ వయస్సు 18. ప్రపంచంలోని ఇతర దేశాలలో ఇది 13 నుంచి 18 సంవత్సరాలుగా ఉంది. చాలా దేశాలలో ఇది 16 సంవత్సరాలు.ఇటీవల జపాన్ ఈ వయస్సును 13 నుంచి 16 ఏళ్లకు పెంచింది. జర్మనీ, చైనాలలో సమ్మతి వయస్సు 14 సంవత్సరాలు.సౌదీ అరేబియా, యెమెన్, ఇరాన్, పాకిస్తాన్‌లలో వివాహేతర సెక్స్ (అంగీకారం ప్రకారమే అయినప్పటికీ) చట్టవిరుద్ధం. కఠినమైన శిక్ష విధించే నిబంధనలు కూడా ఉన్నాయి.

# కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలు స్వాహా

- దర్జాగా చేపడుతున్న నిర్మాణాలు బరితెగిస్తున్న రియాల్టర్లు
- జోరుగా రియల్ దందా - జాడలేని రెవిన్యూ అధికారులు
- అధికారులు , ప్రజాప్రతినిధుల అండ.? - మాయమవుతున్న ప్రభుత్వ స్థలాలు









**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** కీసర మండలంలో ప్రభుత్వ స్తలాలు స్వహా చెస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. దర్జాగ అసైన్డ్ భూములను ప్లోట్స్ గా విభజించి రియాల్టర్లు సొమ్ము చేసుకుంటున్న అధికారులు ఇటువైపు చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. చేర్యాల గ్రామపంచాయతీ పరిధి సర్వే నెంబర్ 224 లోని కోట్లు విలువ చేసే మూడు ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. గత కొన్ని రోజులుగా భూకబ్జాదారులు ప్రభుత్వ భూముల్లో 80, 120,180 గజాల ప్లాట్లుగా విభజించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలా చేపట్టిన నిర్మాణాలను అమాయక ప్రజలకు విక్రయస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఈ విషయంలో కీసర మండల రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర వ్యవహరించడం చర్చాంశనీయంగా మారింది. మండల పరిధిలోని చెరువులు, కుంటలతోపాటు , బఫర్ జోన్ స్తలాలు అన్యాక్రాంతమవుతున్న రెవెన్యూ యంత్రాంగం అక్రమార్కులతో కుమ్మకై పట్టించుకోవటం లేదనే స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ గ్రామస్తులు పలు మార్లు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడంలేదు .ప్రభుత్వ భూమిని ప్లాట్లు చేసి విక్రయించడంలో అధికార పార్టీ నేతల హస్తం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సర్వే నెంబర్ 224 లోని ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని స్థానికులు. కోరుతున్నారు

# తెలంగాణలో ఐఏఎస్ బదిలీలు

- హైదరాబాద్ సహా పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశించింది తెలంగాణ. దీనికి సంబంధించిన వేడి రాజుకుంటోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి ఇక ఎంతో సమయం లేదు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికార భారత్ రాష్ట్ర సమితి.. హ్యాట్రిక్‌పై గురి పెట్టింది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోంది. ఈ పరిణామాల మధ్య తెలంగాణలో భారీ ఎత్తున ఐఏఎస్ అధికారుల బదిలీలు చోటు చేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏకంగా 31 మంది ఐఏఎస్ అధికారులను కేసీఆర్ ప్రభుత్వం బదిలీ చేసింది.. వారికి స్థాన చలనం కల్పించింది. జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖలు, విభాగాధిపతులు.. ఇలా దాదాపుగా అన్ని స్థాయిల్లో ఉన్న ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీఓను విడుదల చేశారు.వెయిటింగ్‌లో ఉన్న డాక్టర్ శశాంక్ గోయెల్‌ను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా నియమించింది ప్రభుత్వం. అక్కడున్న బెన్హర్ మహేష్ దత్ ఎక్కాను రిలీవ్ చేసింది. వెయిటింగ్‌లో ఉన్న శైలజా రామయ్యర్‌ను యువజన వ్యవహారాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. అక్కడున్న సందీప్ కుమార్ సుల్తానియాను రిలీవ్ చేసింది. వెయిటింగ్‌లో ఉన్న దాసరి హరిచందన.. ఆయుష్ డైరెక్టర్‌గా అపాయింట్ అయ్యారు. అక్కడున్న ప్రశాంతి రిలీవ్ అయ్యారు. అలగు వర్షిణి చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె వెయిటింగ్‌లో ఉన్నారు. అక్కడున్న జ్యోతి బుద్ధ ప్రకాష్ రిలీవ్ అయ్యారు. స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కొర్ర లక్ష్మీ స్పోర్ట్స్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. వెయిటింగ్‌లో ఉన్న కే హైమావతి ఎయిడ్స్ సొసైటీ డైరెక్టర్‌గా, పంజాగుట్ట డివిజన్ అదనపు కమిషనర్ కే హరిత ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శిగా బదిలీ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కే స్వర్ణలత బదిలీ అయ్యారు. ఆమెకు పోస్టింగ్ ఇవ్వలేదు. జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉన్న కే నిఖిల పర్యాటక శాఖ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.వెయిటింగ్‌లో ఉన్న ఎం సత్య శారదా దేవిని వ్యవసాయం, సహకార శాఖ డిప్యూటీ కార్యదర్శిగా నియమించింది ప్రభుత్వం. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ ప్రియాంక అల.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. అక్కడ ఎఫ్ఏసీగా ఉన్న అనుదీప్ దురిషెట్టి రిలీవ్ అయ్యారు. ములుగు అదనపు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని అదే జిల్లాకు కలెక్టర్‌గా నియమించింది ప్రభుత్వం. అక్కడున్న కృష్ణ ఆదిత్యను బదిలీ చేసింది. కృష్ణ ఆదిత్యను కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా నియమించింది. అక్కడ ఎఫ్ఏసీగా ఉన్న నీతుకుమారి ప్రసాద్‌ను రిలీవ్ చేసింది. సిద్ధిపేట్ జిల్లా అదనపు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్.. పెద్దపల్లికి, పెద్దపల్లి కలెక్టర్ ఎస్ సంగీత సత్యనారాయణ టీఎస్ ఫుడ్ బోర్డ్ ఎండీగా బదిలీ అయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్.. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. అక్కడున్న గౌతమ్ పొట్రు సెర్ప్ సీఈఓగా బదిలీ అయ్యారు. కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్.. ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడున్న స్నేహ శబరీష్.. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా నియమితులయ్యారు.నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ మను చౌదరి.. కామారెడ్డికి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టీఎస్ జగిత్యాలకు బదిలీ అయ్యారు. జగిత్యాల అదనపు కలెక్టర్ మందా మకరందు బదిలీ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి.. హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. అక్కడ ఎఫ్ఏసీగా ఉన్న అమోయ్ కుమార్ రిలీవ్ అయ్యారు. పెద్దపల్లి అదనపు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ నాగర్ కర్నూల్‌కు బదిలీ చేశారు. అక్కడున్న మను చౌదరికి పోస్టింగ్ ఇవ్వలేదు. కరీంనగర్ జిల్లా పరిషత్ సీఈఓ చెక్కా ప్రియాంక.. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

వెయిటింగ్‌లో ఉన్న జల్దా అరుణశ్రీ కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమితులయ్యారు. అక్కడున్న గరిమా అగర్వాల్ బదిలీ అయ్యారు. నిజామాబాద్ అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ బడుగు సంగారెడ్డికి ట్రాన్స్‌ఫర్ అయ్యారు. కరీంనగర్ జాయింట్ కలెక్టర్‌గా శిక్షణలో ఉన్న డాక్టర్ నవీన్ నికొలస్.. రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. అక్కడ ఎఫ్ఏసీగా ఉన్న డీ రొనాల్డ్ రాస్ రిలీవ్ అయ్యారు. మెదక్ అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.. రంగారెడ్డి జిల్లాకు, కరీంనగర్ అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సిద్ధిపేట్ జిల్లాకు బదిలీ అయ్యారు. మందా మకరందు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

# కోడిగుడ్డు మంచిదేకానీ..

## ఇది కూడా తెలుసుకోండి



కోడిగుడ్లు ప్రొటీన్లతో కూడిన మంచి ఆహారం అన్న సంగతి తెలిసిందే. బరువు తగ్గాలనుకునేవారు గుడ్లు తినడం మంచిది. శారీరక సౌష్టవం కోసం కూడా చాలామంది గుడ్లు తీనుకుంటారు. ఇందులో విటమిన్ డి ఉంటుంది. రోగనిరోధకశక్తిని పెంచడంలో ఇది సహాయపడుతుంది. మెదడు పనితీరు, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి ఇవి ఎంతో అవసరం. ఆరోగ్యం కోసం వీటిని తినాలని తెలుసు. అయితే అతిగా తినడం వల్ల ఎంతో ప్రమాదముంది. అది ఏ స్థాయిలో ఉంటుందో అని వివరాలు తెలియక అయోమయానికి గురవుతుంటారు. రోజుకు ఎన్ని గుడ్లు తింటే మంచి ప్రయోజనాలు పొందొచ్చో తెలుసుకుందాం. గుడ్లలో విటమిన్ ఎ, డి, బి-12 పుష్కలంగా ఉంటాయి. రోజుకు గరిష్టంగా రెండు గుడ్లు మాత్రమే తినాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉడికించిన మొత్తం గుడ్డు అయితే 2 కంటే ఎక్కువ తినకూడదు. మధుమేహ వ్యాధిగ్రస్తులు, గుండె జబ్బులతో బాధపడేవారు రోజుకు ఒక గుడ్డు తీసుకోవాలి. పచ్చసొనలో కొవ్వు పుష్కలంగా ఉంటుంది. అంటే ఒక గుడ్డులో 200 ఎంజి కొవ్వు ఉంటుంది. మనిషి శరీరానికి రోజుకు 300 ఎంజీల కొవ్వు అవసరం. గుడ్లు ఎక్కువగా తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల గుండెకు ముప్పు పెరుగుతుంది. రక్తంలో సంతృప్త కొవ్వును గుడ్డు పెంచుతుంది. అవి శరీరానికి చెడు కొవ్వుగా మారి అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ప్రధానంగా గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కోవచ్చు. కాబట్టి గుడ్లు మితంగా తీసుకొని పూర్తి ఆరోగ్యాన్ని పొందాలని పోషకాహార నిపుణులు కూడా తెలియజేస్తున్నారు.

## రజకుల సంక్షేమాన్ని

# మరచిన ప్రభుత్వం

**శ్రీశైలం** రాష్ట్రంలో ప్రభుత్వం రజకుల సంక్షేమాన్ని పూర్తిగా మరిచిపోయిందని ఏపీ రజక ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు నందవరం శ్రీనివాసులు రజక ఆరోపించారు. నంద్యాల పట్టణంలోని గుడిపాటిగడ్డ, ఫరూఖ్ నగర్ కు చెందిన 50 కుటుంబాల రజకులు ఐకమత్యంగా మంగళవారం చిన్న చెరువుకట్ట దగ్గర గంగమ్మ బోనాల జాతర కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు యన్. శ్రీనివాసులు రజక ఆహ్వానించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో రాజకీయ పార్టీలు కేవలం రజకులతో ఓట్లు వేయించుకొని, అధికారంలోకి వచ్చిన తరువాత రజకుల గురించి మాట్లాడడం లేదని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా రజకుల సంక్షేమాన్ని మారిపోయారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు వస్తే రజకుల ఓట్ల కోసం ఇస్త్రీ పెట్టెలు, డబ్బులు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని రజకుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రజకులు రానున్న ఎన్నికల దృష్ట్యా ఇస్త్రీ పెట్టెలు, ధోబీఘాట్లు, ఓటుకు నోటు ముఖ్యం కాదని, మన రాజ్యాంగ హక్కుల కోసం, రాజకీయ రిజర్వేషన్ల కోసం, సంక్షేమం కోసం, పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.

అదేవిదంగా భారత దేశంలో 17 రాష్ట్రాలలో రజకులు ఎస్సీలు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం బీసీ లుగా అట్టడుగు స్థాయిలో వెనుక పడ్డారని తెలిపారు.రజకులు రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల పైచిలుకు జనాభ ఉందని రాజకీయ పార్టీలు రజకులకు 10% రాజకీయ రిజర్వేషన్లను, నిరుద్యోగ భృతి క్రింద 5వేలు రూపాయలను,50 సం.లు వున్న ప్రతి రజకుడుకి వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రజకుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకోసమే, రానున్న రోజుల్లో అన్ని దళిత ప్రజా సంఘాలను కలుపుకొని రజకుల ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్య క్రమమంలో ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, హనుమంతు, రమేష్, తుగ్గలి నాగేంద్ర, మటన్ మధు, శ్రీరాములు, రజక మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష లో ప్రతి కుటుంబం కవర్ చేయాలి
## ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ నాటికి ఆయా శాఖలకు అప్పగించాలి

**తిరుపతి** ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ కల్లా పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని, జగనన్న సురక్ష లో ప్రతి కుటుంబం కవర్ చేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణా రెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం అమరావతి నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె ఎస్ జవహర్ రెడ్డి , వివిధ శాఖల కార్యదర్శులు వర్చువల్ విధానంలో పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా తిరుపతి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కె వెంకట రమణా రెడ్డి , జేసి డి కె బాలాజీ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై దిశా నిర్దేశం చేశారు.ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు సచివాలయాలు జిల్లాలో 487 మంజూరు కాగా225 పూర్తి చేసుకున్నామని అలాగే రైతు భరోసా కేంద్రాలు 431గానూ 183, విలేజ్ హెల్త్ క్లినిక్స్. 385 గానూ 83 పూర్తి చేసుకున్నామని మిగిలిన వాటిపై దృష్టి పెట్టాలని నిర్దేశించిన సమయం సెప్టెంబర్ కు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని జిల్లా పంచాయతీ ఇంజనీర్ శంకర నారాయణ కు సూచించారు.జగనన్న సురక్ష లో ప్రతి కుటుంబం కవర్ చేయాలి, జిల్లాలో 691 సచివాలయాల పరిధిలో 517 సర్వే పూర్తి చేసి 4,03,879 గృహాలు కవర్ చేసాము, 347 సచవాలయాల పరిధిలో క్యాంపు లు నిర్వహించి ఒక లక్ష 87 వేల కు పైగా కుటుంబాలకు అవసరమైన ధృవ పత్రాలు అందించామన్నారు. డి ఎల్ డి ఓ సుశీల దేవి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రతి కుటుంబం కవర్ చేయాలి అన్నారు. స్పందన వినతులు పరిష్కరించినవి ఓపెన్ కారాదు, అర్థవంతంగా పరిష్కారం చూపాలని అన్నారు. సి డి, ఎన్ సి డి సర్వే లో గుర్తించిన జబ్బుల కు వైద్య చికిత్సలు అందించాలి

## బయో మిథనైజేషన్ గ్యాస్ ఉత్పత్తిని పెంచండి

**తిరుపతి** బయో మిథనైజేషన్ గ్యాస్ ఉత్పత్తిని పెంచేలా తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా 25 ఎం.ఎల్.డి మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తూకివాకం దగ్గరున్న మహేంద్ర బయో మిథనైజేషన్ ప్లాంట్ ను శుక్రవారం పరిశీలిస్తూ పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్ గ్యాస్ ఉత్పత్తికి ఇకపై ప్రతిరోజు 50 టన్నుల ఆహార వ్యర్థాలను, మార్కెట్ వ్యర్థలను సేకరించి ప్లాంట్ కి తరలించాలన్నారు. తిరుపతి నగరంలోని ప్రతి ఒక్క చిన్న, పెద్ద హోటల్ల నుండి మిగిలి పోయిన ఆహారాన్ని తనీగా సేకరించాలని, అదేవిధంగా పెద్ద మార్కెట్, చిన్న మార్కెట్, రైతు బజార్ల నుండి పాడైపోయిన కూరగాయలను, పండ్లను సేకరించి బయో ప్లాంట్ కి తరలించి సి.ఎన్.జి గ్యాస్ ఉత్పత్తికి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే




'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హిరోషిమాపై పడిన లిటిల్ బాయ్



సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?




జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది. విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా





హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?




అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హిరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.

## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి



స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హీరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హీరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హీరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హీరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హీరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హీరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హీరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'



1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం



బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పి లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ



ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయిూ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

### విజయవాడలో మూడు రోజుల పాటు

# సీ ఫుడ్ ఫెస్టివల్

**అమరావతి :** మత్స్య సంపద వినియోగాన్ని దేశీయంగా పెంచేందుకు, అందుకు అవసరమైన ప్రత్యామ్నాయ మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పర్చాలనే లక్ష్యంతో విజయవాడలో మూడు రోజుల పాటు సీ ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ కె.కన్నబాబు తెలిపారు. ఈ నెల 28 నుండి 30 వ తేదీ వరకు విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్లో భూమి ఆర్గానిక్స్ సౌజన్యంతో ప్రభుత్వం ఎంతో ఘనంగా ఈ ఫెస్టివల్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం వెలగపూడి ఆంధ్రప్రదేశ్ సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ సాలీనా 50 లక్షల మెట్రిక్ టన్నుల మత్స్య సంపద ఉత్పత్తితో రాష్ట్రం ఆక్వా హబ్ గా పేరుగాంచినప్పటికీ దేశీయ వినియోగం చాలా తక్కువగా ఉందన్నారు. ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషక విలువలు ఉన్న ఈ మత్స్య సంపదను రాష్ట్రంలో సాలీనా ఒక వ్యక్తి కేవలం 8 కే.జి.లకు మించి వినియోగించుకోవడం లేదన్నారు. ఒకప్పుడు రొయ్యలను బ్రెజిల్ పూర్తిస్థాయిలో ఎగుమతి చేసేదని, అయితే డొమెస్టిక్ మార్కెట్ పెంచుకోవడం వల్ల స్థానికంగానే రొయ్యలను వినిగించుకునే స్థాయికి బ్రెజిల్ ఎదిగిందన్నారు. అదే స్థాయిలో మన రాష్ట్రం కూడా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 75 శాతం మేర రొయ్యలు మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతుంటే, వాటి వినియోగం మాత్రం రాష్ట్రంలో కేవలం 5 శాతం లోపే ఉందన్నారు. మిగిలిన రొయ్య అంతా రాష్ట్రం నుండి ఎగుమతి అవుతున్నదని, అంతర్జాతీయ మార్కెట్ పై ఆధార పడి ఆ రొయ్యరేటు ఉంటుందని, అక్కడ ఏమన్నా తేడా వస్తే మన రైతులు నష్టాలకు గురి కావాల్సి పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఇటు వంటి పరిస్థితులను అదిగమించేందుకు డొమెస్టిక్ మార్కెట్ ను విస్తృత పర్చాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సూచించారన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని మత్స్యకారులకు మరియు మత్స్య సంపదను సాగు చేసే రైతులకు మేలు చేసే విధంగా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు పర్చాలని రెండేళ్ల క్రింద రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు.

## శభాష్.. హిమాన్స్ ..తాతకు, తండ్రికి బుద్ధి చెప్పావు

**నల్గొండ :** కరెంట్ 11 గంటల కన్నా ఎక్కువ రావడం లేదని తాను చెప్పడంతోనే నల్గొండ జిల్లాలోని 350 సబ్ స్టేషన్లలో లాగ్ బుక్స్ గుంజుకెళ్లారని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన నల్గొండలో మీడియా తో మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియక పరేషాన్‌లో ఉన్నారని, 24 గంటల కరెంటు ఇవ్వడం కేటీఆర్‌కు చేత కాదని.. కనీసం ప్రభుత్వ విద్యాసంస్థల్లోనైనా బాత్రూమ్స్ బాగు చేయించాలని సూచించారు.ఈ సందర్భంగా హిమాన్స్ శభాష్.. అంటూ.. తాతకు, తండ్రికి బుద్ధి చెప్పావని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కన్నీళ్లు పెట్టుకున్న హిమాన్స్‌ను చూసైనా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. మూడు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని.. మేము చేసేదే చెబుతామని అన్నారు. ఈ నెల 20న ప్రియాంక గాంధీ సభలో మహిళల కోసం డిక్లరేషన్ చేయబోతున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ.5 వేల పెన్షన్ ఇస్తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

### శ్రీకాళహస్తి సీఐ కి మానవ హక్కుల

# కమిషన్ నోటీస్ జారీ

**తిరుపతి** తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తికి చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంజు యాదవ్ పై మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది. జనసేన పార్టీకి చెందిన నేతపై తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేతితో కొట్టిన ఘటన గత బుధవారం చోటుచేసుకున్న సంగతి విధితమే.జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన వారు దుమారం సృష్టించారు. వాలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీ నేతలు, వాలంటీర్లు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇందుకు ప్రతిగా శ్రీకాళహస్తిలో బుధవారం జనసేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కళ్యాణ మండపం సమీపంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టె సాయి మహేష్‌తో పాటు ఇతర నాయకులు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకుని నాయకులందరినీ బలవంతంగా టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో టౌన్ సీఐ అంజుయాదవ్ జనసేన నాయకుడు సాయిపై అసభ్యంగా ప్రవర్తించారు. ఆమె రెండు చెంపల మీద కొట్టింది. ఈ ఆకస్మిక పరిణామంతో బిత్తరపోయిన జనసేన నాయకులు సిఐ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించిన ఘటనలో పలువురు జనసేన నాయకులపై టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనను వివిధ దిన పత్రికలో ప్రచురించబడిన ఫోటోలను మానవ హక్కుల సంఘం పరిశీలించి సుమోటో కేసుగా నమోచేసింది. ఇందుకు సంబంధించి ప్రతివాదులైన ఐదు మందికి నోటీసులు జారీ చేశారు. ఈనెల 27 వ తేదీలోగా అందుకు సమాధానం ఇవ్వాలని అందులో ఆదేశించారు.

## కార్ల దొంగల అరెస్టు

**బాలానగర్** జల్సాలకు అలువాటు పడి ఈజీ మనీ కోసం కార్లను కిరాయికి తీసుకొని వాటిని తనఖా పెటే ముఠాను పోలీసులు అరెస్టు చేసారు. శాపూర్ నగర్ లోని బాలానగర్ డిసిపి కార్యాలయంలో బాలానగర్ డిసిపి శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్లను కిరాయికి తీసుకొని వాటిలో ఉన్న జీపీఎస్ సిస్టమ్ ను తొలగించి, కార్లను మరో పార్టీ వద్ద తాకట్టు పెట్టి అందినంత నగదుతో ఉడాయించే ముఠాను అరెస్ట్ చేసిన బాలానగర్ ఎస్వోటీ మరియు సనత్ నగర్ పియస్ పోలీసులు. ముఖ్యంగా ఈ ముఠా ఎస్ ఆర్ నగర్, సనత్ నగర్, జగద్గిరిగుట్ట, బాచుపల్లి పియస్ పరిధులలో కార్లను కిరాయికి తీసుకొని నేరానికి పాల్పడుతున్నారని పక్కా సమాచారంతో బాలానగర్ ఎస్వోటీ , సనత్ నగర్ పియస్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారని, ఇద్దరు నింధితులు ప్రవీణ్ కుమార్(39), మహమద్ ఓమర్(28) లను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి వివిద కపెనీలకు చెందిన 16కార్ల స్వాధీనం చేసుకున్నారని డిసిపి తెలిపారు. మరో నింధితుడు అహ్మద్ అలీ పరారీలో ఉన్నాడని తెలిపాడు. వీటి విలువ సుమారు కోటి పది లక్షలు(?1,10,00,00/-) వరకు ఉంటుందని, ప్రజలు కార్లను కిరాయికి ఇచ్చేటప్పుడు అన్ని విధాలుగా అడ్రస్ ప్రూఫ్ లు చెక్ చోసుకొని ఇవ్వాలని తెలిపారు.

## గ్యాస్ లీకేజీ ఘటనలో నలుగురు మృతి

**దోమలగూడ** గ్యాస్ లీకేజీ అయి మంటలు అంటుకున్న ఘటనలో మృతుల సంఖ్య నాలుగుకు చేరాయి. దోమలగూడ రోజ్ కాలనీలో ఈనెల 11వ తేదీన పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీకేజీ అయి మంటలు అంటు కొని ఏడు మంది కి తీవ్ర గాయాలు అయిన విషయం తెలిసిందే. వారికి గాంధీ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. గాయపడిన శరణ్య చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. శుక్రవారం నాడు తీవ్రంగా కాలిన గాయాలు అయిన పద్మ (53), ఆమె కూతురు ధనలక్ష్మి (28), ధనలక్ష్మి కుమారుడు అభినవ్ (7) లు గాంధీ ఆసుపత్రిలో చికత్సపొందుతూ మృతి చెందారు.

# వాలంటీర్లు దైవాంశసంభూతులు

### – మంత్రి మేరుగ నాగార్జున

వాలంటీర్లపై ప్రతిపక్షాల వ్యాఖ్యలను ఖండిస్తున్నామని.. వాలం టీర్లు దైవంశ సంభూతులు అని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు.కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవ లు అందించారని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ కళ్ళు ఉన్న కబోదిలా వ్యవహ రిస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ హాస్టల్ లో అన్ని మౌలిక సదుపాయాల కల్పిస్తున్నామని.. కాస్మొటిక్ చార్జీలు పెండింగ్ ఏమీ లేవని తెలిపారు. విద్యు త్ చార్జీలు పెరుగుతుంటాయి.

తగ్గు తుంటాయన్నారు. పార్టీ నుంచి కొంత మంది వెళ్తుంటారు.. వస్తుంటారని... పంచకర్ల రమేష్ ఎందుకు వెళ్లారో తెలీదన్నారు. క్యాబినెట్ సమావేశంలో సీఎం జగన్ చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. దళితులకు అసైన్డ్ భూములు ఇచ్చినా వాటి మీద హక్కు లేదని.. వారికి హక్కులు కల్పి స్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారన్నా రు. దళితుల కోసం స్మశాన స్థలాలు ఇవ్వాలని సీఎం జగన్ నిర్ణయం తీసు కున్నట్లు మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు

# ఏలూరు జిల్లా లో ఘోరం..

**ఏలూరు :** పెదపాడు మండలం వట్లూరులో ఘోరం చోటు చేసుకుంది. భార్య మొదటి భర్త ఇద్దరు కూతుళ్లపై రెండో భర్త ఏళ్ల తరబడి లైంగిక దాడి చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. టెన్త్ క్లాస్ చదువుతున్న భార్య మొదటి కుమార్తెపై రెండవ భర్త అయిన పుట్టా సతీష్ కుమార్ (43) లైంగిక దాడి చేశాడు. ఆ అమ్మాయి ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆ తరువాత మళ్లీ గర్భం దాల్చింది. అంతటితో ఆగక రెండో కుమార్తెపై కూడా వరుసగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. రెండో కుమార్తె గర్భం దాల్చి ఆపై చనిపోయిన బిడ్డకు జన్మనిచ్చింది. ఇంతటి దారుణానికి భార్య సహకారంతోనే భర్త పాల్పడటం షాకింగ్‌గా మారింది.మొదటి భర్త చనిపోవడంతో సతీష్‌ను సదరు మహిళ రెండో పెళ్లి చేసుకుంది. తనకు పిల్లలు కావాలని పెళ్లి చేసుకున్న మహిళను సతీష్ కుమార్ అడిగాడు. తనకు పిల్లలు పుట్టే అవకాశం లేకపోవడంతో.. తన మొదటి భర్తకు పుట్టిన ఇద్దరు కూతుళ్లను సతీష్ వద్దకు మహిళ బలవంతంగా పంపించింది. మహిళకు, రెండో భర్త సతీష్‌కు మధ్య విభేదాలు రావడంతో ఈ ఘోరం వెలుగు చూసింది. ఏలూరు దిశ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై కేసు నమోదు అయ్యింది. భార్యాభర్తలిద్దరినీ అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. నిందితులపై పోక్సో, లైంగిక దాడుల కేసు నమోదు అయ్యింది.

# శాంతి ర్యాలీ

**గూడూరు** మణిపూర్ రాష్ట్రం లో క్రైస్తవులపై చర్చిలపై దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని దేశవ్యాప్తంగా అన్ని మతాలవారు సోదర భావంతో ఉంటున్నారని గూడూరు డివిజన్ పాస్టర్స్ అండ్ లీడర్స్ కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ నాయకులు రవికుమార్ వెల్లడించారు గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ నుండి డివిజన్ పాస్టర్స్ అండ్ లీడర్స్ కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాస్టర్లు మరియు క్రైస్తవులు కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ పట్టణ పురవీధుల్లో నిర్వహించారు సొసైటీ నాయకులు రవికుమార్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులు పై అలాగే ప్రార్థన మందిరాలపై దాడులు ఎక్కువగా జరుగుతూ ఉన్నాయని అనేక సంవత్సరాలుగా క్రైస్తవులు భారత దేశంలో విద్యా వైద్య రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు అన్ని మతాలవారు సోదర భావంతో ఉండాలని మణిపూర్ లో సాధారణ పరిస్థితులు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు .

## వైఎస్ జగన్ ను ఓడించడం చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు సాధ్యం కాదు

**తిరుపతి** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఓడించడం చంద్రబాబుకి, అతన్ని సమర్థించే పవన్ కళ్యాణ్ కి సాధ్యపడే విషయం కాదని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి ఆరవ డివిజన్ లో శుక్రవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి పర్యటిస్తూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించిన అనంతరం మీడియా ప్రతినిధులతో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల కంటే ఈసారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరిన్ని మెజార్టీ స్థానాల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ప్రజలంతా ఉవ్విళ్లూరుతున్నారని భూమన చెప్పారు. కిందటి ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీకి కొంత శాతం మేరకు ఓటింగ్ తగ్గిందని... అయితే ముఖ్యమంత్రి గా జగనన్న
చేస్తున్న మంచి పనులు కారణంగా ఈసారి పట్టణ ప్రాంతాల్లో కూడా గణనీయంగా తమకు ఓటింగ్ పెరగనుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబును, పవన్ కళ్యాణ్ లను ప్రజలు పూర్తిగా మట్టుపెట్టే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. జగనన్నకు ఉన్న ప్రజాదరణ ముందు గెలవలేమన్న భయంతోనే ఓర్వలేని శక్తులన్నీ జగన్ మోహన్ రెడ్డి మీద ఇష్టమొచ్చినట్టు తమ అక్కసు వెళ్లగక్కుతున్నాయని ఆక్షేపించారు. పేదల అభ్యున్నతి కోసమే అంటూ పుట్టుకొచ్చిన అనేక రాజకీయ పార్టీలు...అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల మంచి గురించి పట్టించుకోని కారణంగా తనం అవుతూ వస్తున్నాయని, అందులో చంద్రబాబు పార్టీ మొదటి స్థానం వహిస్తుందన్నారు. అయితే జగనన్న ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రజల పక్షం వహించి అనేక మంచి కార్యక్రమాలను చేపట్టిందని.. దేశం లోనే మరే ఇతర ప్రభుత్వాలు గానీ మరే పాలకులు గానీ చేయని విధంగా జగనన్న ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టారని ప్రశంసించారు. చంద్రబాబు మాత్రం ధనవంతులతో కలిసి
పేదలకు కీడు తలపెడుతున్నారని భూమన ధ్వజమెత్తారు.

### రేణిగుంట విమానాశ్రయంలో

## రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం

**తిరుపతి :** తిరుపతి జిల్లాలోని జాతీయ సంస్కత యూనివర్సిటీ లో మూడు రోజుల పాటు జరుగుతున్న జాతీయ సంస్కృత సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు శుక్రవారం మధ్యాహ్నం 12.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న శ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి ఘన స్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ కే వెంకట రమణా రెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత, కేంద్ర సాంస్కృతిక శాఖ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు గవర్నర్ కి ఘన స్వాగతం పలికారు. వీరితో పాటుగా లైజన్ ఆఫీసర్ భాస్కర్ నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీఓ ?రామారావు, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర్, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

### శ్రీ కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

**తిరుపతి:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం పవిత్ర సమర్పణ శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, కుంభారాధన, ఉక్తహోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. ధ్రువమూర్తులు, కౌతుకమూర్తులు , స్నపనమూర్తులకుబలిమూర్తులకు పవిత్రాలు సమర్పించారు. అదే విధంగా విష్వక్సేన, ద్వారపాలకులు , భాష్యకార్లు, గరుడాళ్వార్, యాగశాలలోని హోమగుండాలు , బలిపీఠం ధ్వజస్తంభం, ఆలయం ఎదురుగా గల ఆంజనేయస్వామివారికి పవిత్రాలు సమర్పించారు.

## కాంగ్రెస్ అందోళన కేసీఆర్ దిష్టిబొమ్మ ఉరితీత

**ఆదిలాబాద్** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో సీఎం కేసీఆర్ , ఎమ్మెల్యే జోగురామన్న ల దిష్టి బోమ్మలను ఉరితీశారు కాంగ్రెస్ నాయకులు. సినిమారోడ్డు లో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న. దిష్టిబోమ్మలని హోర్డింగ్ కు ఉరితీశారు... ఉచిత విద్యుత్ ఇవ్వడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు... సర్కారు తీరును నిరశిస్తూ దిష్టి బోమ్మలను దగ్ధం చేశారు.. నిన్న ఆదిలాబాద్ లో రేవంత్ రెడ్డి దిష్టిబోమ్మను ఉరివేసివేలాడదీశారు... ఈ రోజు దానికి ప్రతిగా సీఎం , కేసీఆర్, ఎమ్మెల్యే రామన్న దిష్టిబోమ్మలను ఉరి వేసి వేలాడదీశారు. ... ఎమ్మెల్యే రామన్న కు కాంగ్రెస్ నాయకుడు సాజిద్ ఖాన్ హెచ్చరికలు జారీ చేశారు... రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో బిఆర్ ఏస్ నాయకులకు బుద్ది చెబుతామన్నారు..

# బీజేపీ నేత సుహాసినీ రెడ్డి అందోళన

**ఇచ్చోడ** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. వసతిగృహంలో కనీస మౌలికవసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ముందు జాతీయ రహదారిపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి బైఠాయించారు.

సుహాసిని రెడ్డి, బీజేపీ కార్యకర్తలను అదుపులో తీసుకునే క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. వసతిగృహంలో విద్యార్థినులకు కనీసం స్నానం చేయటానికి నీరు లేదని, సరైన మరుగుదొడ్లు లేక ఆరు బయట విద్యార్థినులు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఉందని సుహాసిని రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థినుల తల్లితండ్రులు కోరడంతో రెసిడెన్షియల్ వసతిగృహాన్ని సుహాసిని రెడ్డి సందర్శించిన క్రమంలో దారుణమైన పరిస్థితితులను ఎదుర్కుంటున్నామని సుహాసిని రెడ్డి దృష్టికి విద్యార్థినులు తీసుకవచ్చారు.

## ఎమ్మెల్యే రఘునందన్ రావు అందోళన

**సిద్దిపేట** సిద్దిపేట జిల్లా తోగుట తహశీల్దార్ కార్యాలయం వద్ద దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆందోళనకు దిగారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు మద్దతుగా ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆందోళన చేసారు. ఆదనపు టీఎంసీ కోసం భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెక్కులు వెంటనే ఇవ్వాలని భూనిర్వాసితులు ఆందోళన చేసారు. చెక్కులు వచ్చినా నిర్వాసితులకు ఎందుకు ఇవ్వడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మండిపడ్డారు. వెంటనే నిర్వాసితుల కు చెక్కులు ఇవ్వాలని రఘునందన్ రావు డిమాండ్ చేసారు.

## మున్నూరుకాపుల సంక్షేమానికి సహకరిస్తా

### – కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**మెట్ పల్లి :** మున్నూరు కాపులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి వారి సంక్షేమానికి సహకరిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు,సంఘ నాయకులు ఎమ్మెల్యే ను కలిసి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థులకోసం హాస్టల్,జిల్లా సంఘ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయింపును ,అందుకు తగిన నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి మంత్రి కొప్పుల ఈశ్వర్ తో,జిల్లా ఎమ్మెల్యేలతో మాట్లాడి సాధ్యమయినంత త్వరలోనే స్థలం,అందుకు తగిన నిధులు కేటాయింపు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా రైతు బందు,రైతు భీమా,24 గంటల ఉచిత కరెంట్ వంటివి అమలు చేస్తున్నారని,వీటి ఫలాలు వ్యవసాయం పైనే ఆధారపడిన మున్నూరు కాపులకే ఎక్కువ దక్కుతున్నాయన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మున్నూరు కాపులకు తగినగుర్తింపునిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సత్వర స్పందన పట్ల మున్నూరు కాపుల తరపున హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 60 వేలకు పైగా మున్నూరు కాపు కుటుంబాలున్నవని,సమావేశాల నిర్వహణకు,విద్యార్థుల కోసం హాస్టల్ వసతి ఆవశ్యకతను వివరించారు. తమ సంఘ నాయకులు కోరిన వెంటనే స్థల కేటాయింపుకు,నిర్మాణం కోసం నిధులు త్వరలోనే మంజూరు కు కృషి చేస్తామనడం పట్ల ఎమ్మెల్యే కు తమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో అన్ని మండలాల్లో,గ్రామాల్లో బీసీ వర్గాల కమ్యూనిటీ హాళ్లకు నిధులు మంజూరు చేయడం తో పాటు,ఉద్యోగులకు,పెన్షనర్ల కు తోడ్పాటు అందించడను ప్రస్తావిస్తూ ఆదర్శ ఎమ్మెల్యే గా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం,సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,విద్యావంతుల వేదిక కన్వెనర్ సాసల మల్లికార్జున్, జిల్లా నాయకులు చిట్ల రమణ, కొల శ్రీనివాస్,ఒజ్జెల బుచ్చిరెడ్డి,డాక్టర్ వెంకట్ రెడ్డి,డబ్బా రమేష్,తోట నారాయణ,దొరిశెట్టి రాజేష్,పుప్పాల ప్రభాకర్,షేర్ నర్సా రెడ్డి,లక్ష్మినారాయణ,మార్గం నరేశ్, హన్మాండ్లు, లైసెట్టి వెంకట్,పుప్పాల కిషోర్ కుమార్,పిట్ట ధర్మరాజు,బొడ్ల ఆనంద్,ఒజ్జల శ్రీనివాస్,గంగాధర్,లోలపు ప్రవీణ్,ధోనికేల నవీన్,జిల్లా,మండలాల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల పోరాటానికి అండగా ఉంటాం

**జగిత్యాల** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాట సమ్మెకు అండగా ఉంటామని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయం ఎదుట జరుగుతున్న కార్మికుల సమ్మెలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.తెలంగాణ ఉద్యమ రథసారథి, జనసమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం నాయకత్వంలో కార్మికుల సమ్మె కు అండగా ఉండి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా కార్మికుల సమస్యలు నెరవేరే దాకా పోరాటం చేస్తామన్నారు. పంచాయతీ కార్మికులు ఎలాంటి బెదిరింపులకు, ప్రలోభాలకు లొంగకుండా న్యాయపోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగించాలని సూచించారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై నిరసన

**బద్వేలు** బద్వేలు నియోజకవర్గం కలసపాడు లో మండలంలోని అన్ని పంచాయతీల వాలంటీర్లు శుక్రవారం పవన్ కళ్యాణ్ వ్యాఖ్య లపై నిరసన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటర్ వ్యవస్థ ఇంటింటికి వెళ్లి ప్రజల బాగోగులను చూస్తూ వారికి అనుగుణంగా సంక్షేమ పథకాలను చరవేస్తూ ఉంటే వారిని పవన్ కళ్యాణ్ నీచంగా చూడడం చాలా బాధగా ఉందని వారు దానికి వైయస్సార్ కూడలిలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు వాలంటీర్ల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు అన్నా రెడ్డి విజయభాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి మండల జేఏసీ కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి దేవసాని శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పులి వీరారెడ్డి యూత్ ప్రెసిడెంట్ అన్నా రెడ్డి వెంకట్రామి రెడ్డి గంగరాజు హరిబాబు వాలంటీర్లు సుమారుగా వందమందికి పైగా పాల్గొన్నారు

# చిరుధాన్యాల సాగు పెంచాలి

**బద్వేలు** గోపవరం మండల పరిధిలోని వ్యవసాయ సలహా మండలి సభ్యులు మరియు రైతులతో వ్యవసాయ సలహా మండలి సమావేశము నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు చిరుధాన్యాలు సాగును బాగా పెంచాలని అందుకు సంబంధించి ప్రభుత్వం కేటాయించిన మినీ కిట్లు అయినటువంటి కంది మరియు కొర్రలు ఇవ్వడం జరిగిందని, చిరుధాన్యాలు బాగా అధిక శాతం పండించి తినడం ద్వారా పౌష్టికాహార లోపాన్ని అధిగమించవచ్చు అని తెలియజేశారు. ఈ సీజన్లో పండించే ప్రతి చెరువుదాన్యాలని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కొనుగోలు చేయడం జరుగుతుందని కావున రైతులకు గిట్టుబాటు ధర గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు.తదుపరి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం పతకాలైనటువంటి డ్రిప్పులు, స్ప్రింక్లర్లు మరియు ఎమ్మార్పీ తరకే ఎరువులు మొదలు పథకాలను క్షేత్రస్థాయిలో అమలయేలా చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపవరం మండల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి ,సభ్యులు రామ సుబ్బారెడ్డి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహు కేతు పూజల్లో సినీనటి శ్రీముఖి

ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం సినీనటి శ్రీముఖి కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు .వారికి శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం రాహుకాల సమయం లో సహస్ర లింగం వద్ద ఆమె ప్రత్యేక రాహు కేతు పూజలు నిర్వహించుకున్నారు. తరువాత శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయిలిగేశ్వర స్వామి వారి దర్శించుకుని శ్రీ గురుదక్షిణ మూర్తి సన్నిధి వద్ద ఆలయ అదికారులు శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్,మరియు వేద పండితులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో సినీ నటుడు సాయిధర్మతేజ్

ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం సినీ నటుడు సాయిధర్మతేజ్ఆలయం కు విచ్చేశారు .వారికి శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయిలిగేశ్వర స్వామి వారి దర్శించుకుని శ్రీ గురుదక్షిణ మూర్తి సన్నిధి వద్ద ఆలయ అదికారులు శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను సాయిధర్మతేజ్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్,మరియు వేద పండితులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడి చెక్కుల పంపిణీ

### – పాల్గోన్న ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్

**మదనపల్లె** అన్నమయ్య జిల్లా మదనపల్లి టిప్పు సుల్తాన్ గ్రౌండ్ నందు అమ్మఒడి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే నవాజ్ అన్న జిల్లా కలెక్టర్ మదనపల్లి ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర మాట్లాడుతూ అమ్మఒడి విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుంది. నాడు నేడు కింద పాఠశాల అభివృద్ధి ఎంతో గొప్ప కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు
ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత నాడు నేడు కింద పాఠశాలను అభివృద్ధి పథకంలో తీసుకెళ్లిన ఘనత వైసిపిది అన్నారు.

# హృదయాలను బరువెక్కిస్తుంది



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ జంటగా నటించిన చిత్రం 'బేబీ'. సాయిరాజేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎస్.కె.ఎన్. నిర్మించారు. నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథిగా విచ్చేసిన అగ్ర నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ 'సినిమా రషెస్ చూసిన తర్వాత ఇదొక కల్ట్ మూవీ అవుతుందనిపించింది. ఈ సినిమా చూసి విజయ్ దేవరకొండకు ఫోన్ చేసి 'మీ తమ్ముడు అద్భుతంగా పర్‌ఫార్మెన్స్ కనబరిచాడు' అని చెప్పాను.కొన్ని సన్నివేశాల్లో ఆనంద్ నటన కన్నీళ్లు తెప్పిస్తుంది' అన్నారు. 'నిన్న మా టీమ్ అంతా ఈ సినిమా చూశాం. ప్రతి ఒక్కరి గుండె బరువెక్కింది. ఈ సినిమాతో ఆనంద్ దేవరకొండకు మంచి బ్రేక్ రాబోతున్నది.

హృదయాల్ని హత్తుకునే భావోద్వేగాలతో సాగే చిత్రమిది' అని దర్శకుడు పేర్కొన్నారు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ విజయం సాధిస్తుందని, పాటలు అద్భుతంగా ఉన్నాయని బలగం వేణు పేర్కొన్నారు. ఎమోషనల్ లవ్‌స్టోరీగా ప్రతి ఒక్కరిని మెప్పిస్తుందని నిర్మాత ఎస్.కె.ఎన్. తెలిపారు.

# చాలా హ్యాపీగా ఉంది..

## బేబి హీరోహీరోయిన్లతో విజయ్ దేవరకొండ



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండ వైష్ణవి చైతన్య హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ డైరెక్ట్ చేశాడు. ట్రయాంగిల్ లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విరాజ్ అశ్విన్ కీలక పాత్రలో నటించాడు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బేబి నేడు థియేటర్లలోకి వచ్చేసింది.టీజర్, ట్రైలర్, పాటలు.. ఇలా అన్ని సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసినట్టుగానే బేబి బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి చైతన్యను హ్యాపీ మూడ్‌లో హగ్ చేసుకున్న స్టిల్‌ను ట్విట్టర్‌లో షేర్ చేస్తూ.. నేను చాలా సంతోషంగా ఉన్నా. ఈ బేబీస్ (ఆనంద్, వైష్ణవి చైతన్య) బాగా నటించారు. సినిమా ప్రభావం చాలా ఉంది. నిన్న రాత్రి ప్రీమియర్ షోలో మేమంతా ఏడుస్తూ షోను షురూ చేసి.. ఆ తర్వాత థియేటర్ అంతా కడుపుబ్బా నవ్వులతో నిండిపోయింది.. అని ట్వీట్ చేశాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఆనంద్ దేవర కొండ, వైష్ణవి చైతన్య మధ్య చిన్ననాటి ప్రేమ, ఆ తర్వాత వైష్ణవి కాలేజ్ స్టడీస్ కోసం టౌన్‌కు రావడం, అక్కడ విరాజ్ అశ్విన్ పరిచయం కావడం.. ఆ తర్వాత ముగ్గురు మధ్య ఎలాంటి ట్రయాంగిల్ లవ్ ట్రాక్ నడిచిందనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో డైరెక్టర్ సాయిరాజేశ్ హింట్ ఇచ్చేసి.. సినిమాపై క్యూరియాసిటీ పెంచడంలో సక్సెస్ అయ్యాడని అంటున్నారు సినీ జనాలు. చాలా కాలం తర్వాత ఫ్రెష్ ఫీల్ అందించేలా సాగే ఈ నవతరం ట్రయాంగిల్ ప్రేమకథను చాలా మంది ఎంజాయ్ చేస్తున్నారని ట్రేడ్ సర్కిల్ టాక్. బేబి నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఓ రెండు మేఘాలియా, దేవరాజా పాటలు నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతున్నాయి.బేబి చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కేఎన్ నిర్మించారు. ఆనంద్ దేవరకొండ దీంతోపాటు గమ్ గమ్ గణేశాలో కూడా నటిస్తున్నాడు.

# బ్రేక్ తీసుకోవడం తప్పేమి కాదు..

## వైరల్‌గా మారిన సమంత పోస్టు



ఆరోగ్య సమస్యల కారణంగా అగ్ర కథానాయిక సమంత ఏడాది పాటు నటనకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుందని గత కొద్ది రోజులుగా వార్తలొస్తున్నాయి. సమంత ఇన్‌స్టాగ్రామ్ తాజా పోస్ట్ ఆ వార్తలను ధృవీకరించేలా ఉంది. గురువారంతో 'సిటాడెల్' వెబ్‌సిరీస్‌ను పూర్తి చేసింది సమంత. ఈ సందర్భంగా చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. "సిటాడెల్' షూటింగ్ పూర్తయింది. రాబోవు రోజుల్లో ఏం చేయాలో ముందే తెలుసు కాబట్టి బ్రేక్ తీసుకోవడం పెద్ద తప్పుగా అనిపించడం లేదు. మీరంతా నన్ను ఓ ఫ్యామిలీ మెంబర్‌లా భావించి ఆప్యాయత కనబరిచారు. నేను చేసిన ప్రతీ యుద్ధంలో వెన్నంటి ఉంటూ ధైర్యాన్నిచ్చారు. మీ అందరిని గర్వపడేలా చేయాలన్నదే నా కోరిక' అని సమంత తన పోస్ట్‌లో పేర్కొంది. మయోసైటిస్ చికిత్స కోసం సమంత అమెరికా వెళ్లనుందని, అందుకే ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకోనుందని ప్రచారం జరుగుతున్నది. తాజా పోస్ట్ ద్వారా ఆమె పరోక్షంగా ఈ విషయాన్ని వెల్లడించిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# బ్యాడ్ న్యూస్ షేర్ చేసిన డైరెక్టర్ శైలేష్ కొలను



ఎవిశ్వక్ సేన్, శైలేష్ కొలను కాంబో వచ్చిన చిత్రం హిట్. థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకోవడమే కాదు.. డైరెక్టర్‌గా శైలేష్ కొలనుకు బిగ్ బ్రేక్ ఇచ్చింది. శైలేష్ కొలను మరోవైపు హిట్ 2 తో మంచి సక్సెస్ అందుకున్నాడు. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన మాక్స్ (డాగ్) ప్రాణాలు విడిచింది. మాక్స్ తో దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. ఈ విషయాన్ని శైలేష్ కొలను అందరితో పంచుకున్నాడు.బరువెక్కిన హృదయంతో ఈ వార్తను మీతో షేర్ చేసుకుంటున్నా. మా ప్రియమైన మాక్స్ ఇప్పుడే చనిపోయాడు. మాక్స్ తీవ్రమైన టిక్ ఫీవర్‌తో బాధపడుతూ గత పది రోజులుగా పోరాడింది. క్రూరమైన జాతి అయినప్పటికీ.. నా జీవితంలో నేను కలుసుకున్న అత్యంత సున్నితమైన మనసుల్లో ఒకటి మాక్స్. మాక్స్ ఆరోగ్యంగా తిరిగొచ్చేందుకు చేసిన మీ ప్రార్థనలకు ధన్యవాదాలు. ఆఫీసర్ మాక్స్‌ను మీరు మిస్ అవుతారు. మాక్స్ లేకుండా 2 ఇలా ఉండేది కాదు.. అని సందేశాన్ని పోస్ట్ చేశాడు. మాక్స్ మిస్సవుతున్నామంటూ.. విచారం వ్యక్తం చేస్తున్నారు మూవీ లవర్స్, నెటిజన్లు.క్రైం థ్రిల్లర్ జోనర్‌లో హిట్ ప్రాజెక్ట్ ఫ్రాంచైజీగా ప్లాన్ చేయగా.. ఇప్పటికే అడివిశేష్ హీరోగా హిట్ 2 కూడా మంచి వసూళ్లు రాబట్టింది. ఈ సారి న్యాచురల్ స్టార్ నానితో హిట్ 3 ఉండబోతుందని శైలేష్ కొలను ఇప్పటికే ప్రకటించేశాడని తెలిసిందే. హిట్ 3 భారీ స్థాయిలో ఉండబోతుంది. బాణసంచా లోడ్ అవుతోంది.. అంటూ శైలేష్ కొలను చాలా రోజుల క్రితమే అప్‌డేట్ ఇచ్చేశాడు.

## మెగా ప్రిన్సెస్ కోసం స్పెషల్ రూమ్.. వీడియో షేర్ చేసిన ఉపాసన



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , ఉపాసన దంపతులు పెళ్లైన పదేళ్ల తర్వాత తొలిసారి తల్లిదండ్రులైన విషయం తెలిసిందే. జూన్ 20న జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రిలో ఉపాసన పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మెగా ప్రిన్సెస్ రాకతో మెగాస్టార్ ఇంట సందడి నెలకొంది.పాప పుట్టాక చరణ్ దంపతులు చిరంజీవి ఇంటికి షిఫ్ట్ అయ్యారు. ఇటీవలే సాంప్రదాయ బద్ధంగా మెగా వారసురాలికి 'క్లింకారా' అని నామకరణం కూడా చేశారు. కాగా, తమ చిన్నారి కోసం చరణ్-ఉప్సీ ప్రత్యేక గదిని సిద్ధం చేశారు. తమ కుమార్తె అత్యుత్తమంగా మంచి వాతావరణంలో పెరిగేలా బెస్ట్ ఇంటీరియర్ డిజైన్ తో గదిని సిద్ధం చేశారు. ఈ గదిని ఫారెస్ట్ థీమ్ తో రూపొందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఉప్సీ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు.

# సింగర్‌గా విశాల్..

## మార్క్ ఆంటోనీ నయా అప్‌డేట్ అదిరింది



తెలుగు, తమిళం ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని యాక్టర్ విశాల్ . ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రం మార్క్ ఆంటోనీ . అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, సెల్వ రాఘవన్, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంతో ప్లే బ్యాక్ సింగర్‌గా తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు విశాల్. తాజా అప్‌డేట్ ప్రకారం గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో వస్తున్న మార్క్ ఆంటోనీలో ఎనర్జిటిక్ మాస్ నంబర్ అదరదా మామా సాంగ్ పాడాడు విశాల్. జీవీ ప్రకాశ్ కుమార్ కంపోజ్ చేసిన ఈ పాటను జులై 15న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. తెలుగు యాక్టర్ అయిన విశాల్ చెన్నైలో సెటిలై.. ఎక్కువగా తమిళ ఇండస్ట్రీపైనే ఫోకస్ పెడుతున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన మార్క్ ఆంటోనీ ఫస్ట్ లుక్స్‌తోపాటు టీజర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మార్క్ ఆంటోనీ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు. విశాల్ టీం ఇప్పటికేమార్క్ ఆంటోనీ మోషన్ పోస్టర్ తో సునీల్, ఎజేసూర్య, సెల్వ రాఘవన్ పాత్రలను పరిచయం చేస్తూ.. సినిమా ఎలా ఉండబోతుందో క్లారిటీ ఇచ్చేసింది. ఈ చిత్రాన్ని మినీ స్టూడియో బ్యానర్‌పై వినోద్ కుమార్ తెరకెక్కిస్తున్నారు.మార్క్ ఆంటోనీ చిత్రంలో పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

విశాల్ మరోవైపు స్వీయ దర్శకత్వంలో తుప్పరివాలన్ 2 మూవీ చేస్తున్నాడు. ఈ డిటెక్టివ్ ఫిల్మ్‌ను హెూంబ్యానర్ విశాల్ ఫిలిం ఫ్యాక్టరీపై విశాల్ స్వయంగా నిర్మిస్తుండటం విశేషం. అంతేకాకుండా విశాల్ 34కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు విశాల్.

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్




నార్నే నితిన్ హీరోగా జీఏ 2 పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న తాజా చిత్రం గురువారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. అంజిబాబు కంచిపల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్‌నివ్వగా, దిల్ రాజు కెమెరా స్విఛాన్ చేశారు. తొలి సన్నివేశానికి చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. 'సరికొత్త కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాం. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఆకట్టుకుంటుంది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో ప్రకటిస్తాం' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సమీర్ కల్యాణి, సంగీతం: రామ్ మిర్యాల, సహ నిర్మాత: యస్.కె.ఎన్, దర్శకత్వం: అంజిబాబు కంచిపల్లి.

# సినిమాలకు బ్రేక్ ఇవ్వనున్న సమంత..

## క్లారిటీ ఇచ్చిన నటి హెయిర్ స్టైలిస్ట్





టాలీవుడ్ స్టార్ నటి సమంత సినిమాలకు విరామం తీసుకుంటోందంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ విషయంపై సామ్ ఇప్పటి వరకూ స్వయంగా ప్రకటించలేదు. తాజాగా, ఈ అంశంపై ఆమె హెయిర్ స్టైలిస్ట్ రోహిత్ భట్కర్ స్పష్టతనిచ్చారు. సమంతతో దిగిన కొన్ని ఫొటోలను షేర్ చేసిన రోహిత్.. ఆమె వైద్యం కోసం విదేశాలకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు భావోద్వేగంతో కూడిన పోస్టు పెట్టారు.'2 సంవత్సరాలు. 1 సంచలనాత్మక మ్యూజిక్ వీడియో.. 3 సినిమాలు 7 బ్రాండ్ కాంపెయిన్స్, రెండు ఎడిటోరియల్స్. జీవితకాల జ్ఞాపకాలు. బాధ, వేదన, కన్నీళ్లు చూశాము. మీతో ఎంత అందమైన ప్రయాణం. కచ్చితంగా గుర్తుంచుకోవాలి. వైద్యం తీసుకునే సమయంలో మీకు మరింత బలం, శక్తి ఉండాలని కోరుకుంటున్నాను. ఇంతకు ముందు కంటే రెట్టింపు ఉత్సాహంతో తిరిగి రావాలని ఆశిస్తున్నాను. మళ్లీ మిమ్మల్ని కలిసే రోజు కోసం ఆత్రుతగా ఎదురుచూస్తుంటాం' అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. గత కొన్నిరోజులుగా సమంత మయోసైటిస్ అనే ఆటోఇమ్యూనిటీ డిసీజ్ తో బాధపడుతున్న విషయం తెలిసిందే. 'యశోద' చిత్రం తర్వాత మయోసైటిస్ కారణంగా కాస్త బ్రేక్ తీసుకుంది కూడా. ఆ తర్వాత శాకుంతలం పూర్తి చేసింది. ఇప్పుడు వరుణ్ ధావన్ తో కలిసి 'సిటాడెల్' వెబ్ సిరీస్ ను కూడా పూర్తి చేసేసింది. అయితే మయోసైటిస్ నుంచి సామ్ ఇంకా పూర్తిగా కోలుకోలేని కారణంగా.. తన ఆరోగ్యంపై పూర్తి దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందట. ఇందులో భాగంగానే ఒక ఏడాది పాటు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. తన తదుపరి ట్రీట్ మెంట్ కోసం విదేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఈ వార్తలపై రోహిత్ భట్కర్ స్పష్టతనిచ్చారు.

## బీజేపీ గట్టునుంటావా.? కాంగ్రెస్ గట్టునుంటావా.?

వచ్చిన ప్రధాని మోదీ బీఆర్ఎస్ సర్కార్, కేసీఆర్ కుటుంబం, కవిత స్కాంల గురించి నేరుగా విమర్శలు చేశారు. తొమ్మిదేళ్లలో ఎన్నడూ కేసీఆర్ పేరు ఎత్తి విమర్శించలేదు. వరంగల్‌లో కేసీఆర్‌ను నేరుగా టార్గెట్ చేశారు. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అవగాహన ఉందన్న అభిప్రాయం తొలగించే ప్రయత్నం చేశారు. అయినా కేసీఆర్‌ను గద్దె దించాలని బీజేపీలో చేరిన నేతల్లో పూర్తి నమ్మకం కలుగడం లేదు.

### అమిత్‌షా రాక

ఈనెలలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తెలంగాణకు రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీని వీడాలనుకుంటున్న నేతలు కాస్త ఆగాలని నిర్ణయించుకున్నారు. షా పర్యటన తర్వాత నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## నువ్వు దొంగవుకొంపలు అంటిస్తావు

తణుకు (ప్రశ్న న్యూస్) జనసేనాని పవన్ కల్యాణ్ వారాహి విజయ యాత్ర ఏలూరు జిల్లా తణుకు చేరుకుంది. తణుకులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. క్షమాపణలతో తణుకు సభ ప్రారంభిస్తున్నానని తెలిపారు. విడివాడ రామచంద్రరావుకు నా క్షమాపణలు ఇక్కడ జనసేన సీటు ఇచ్చిన వ్యక్తి ఇప్పుడు లేరు పార్టీ వదిలి వెళ్లిపోయారు కానీ సీటు ఇవ్వకపోయినా రామచంద్రరావు పార్టీతోనే ఉన్నారు, పార్టీ కోసమే ఉన్నారు అంటూ పవన్ వివరించారు. తణుకులో పుట్టిన దేవరకొండ బాలగంగాధర తిలక్ తనకు ప్రేరణ అని వెల్లడించారు. తిలక్ రాసిన అమృతం కురిసిన రాత్రి కవితా సంకలనం తనకెంతో ఇష్టమని తెలిపారు. నాడు జనసేన ఆవిర్భావ సభలో తన తొలి పలుకులు తిలక్ కవిత్వమేనని వివరించారు. ఇక, గుణం లేనివాడే కులం గొడుగు పడతాడని జాషువా ఆనాడే చెప్పారంటూ పవన్ కల్యాణ్ విమర్శల పర్వం ప్రారంభించారు. జగన్ 32 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల కొంపలు కూల్చారు. జగన్ అధికారంలోకి రాగానే 32 మంది భవన నిర్మాణ కార్మికులు చనిపోయారు. జగన్ నువ్వు భవన నిర్మాణ కార్మికుల సెస్ నిధులు దోచుకున్నావు. జగన్ నువ్వు ఇంటి పన్ను రూ.650 పెంచావు. నీ చెత్త పాలన వచ్చాకే చెత్తపై పన్ను వచ్చింది. కనీసం తణుకులో డంపింగ్ యార్డ్ కట్టలేని వాడివి చెత్తపై పన్ను వేస్తావా? జగన్ నువ్వు మందుబాబుల పొట్టకొట్టి రూ.30 వేల కోట్లు దోచేశావు.అన్ని రేట్లు పెంచేశావు కాబట్టే పరదాలు కట్టుకుని తిరుగుతున్నావా జగన్? నీ పాలన ఏ మాత్రం బాగా లేదు జగన్ నువ్వు నొక్కని బటన్ ల సంగతి ఏంటి? తణుకులో రూ.309 కోట్ల టీడీఆర్ స్కామ్ అంటున్నారు దీనిపై ఏం చెబుతావు? ఇక్కడ జరిగిన స్కాంపై ఏసీబీ అధికారులు విచారణకు వస్తే నేతలు తప్పించుకుని, కమిషనర్ ను పట్టించారు. సీపీఎస్ రద్దు చేస్తానని మాటిచ్చి, ఇప్పుడు మాట మార్చి, కనీసం జీతాలు కూడా ఇవ్వడంలేదు. ఉద్యోగుల పీఎఫ్ నిధుల కూడా మళ్లించేశావు. అప్పట్లో కాగ్ పట్టుకుంటే సాంకేతిక తప్పిదం అని తప్పించుకున్న దొంగవి నువ్వు జగన్. కార్పొరేషన్ల నిధులు తీసుకుని అమ్మఒడి, వాహనమిత్ర పథకాలకు ఖర్చు చేస్తున్నాడు. కార్పొరేషన్ నిధులు మీకోసమే ఖర్చు పెట్టానంటాడు ఖర్చు చేయాల్సిన నిధులు తాను తరలించుకుంటాడు. ఈ మాత్రానికి వాటికి నవరత్నాలు అని పేరుపెట్టడం ఎందుకు? అని పవన్ ప్రశ్నించారు.తణుకు సభలో జనసేనాని పవన్ కల్యాణ్ సీఎం జగన్ ను టార్గెట్ చేశారు. నువ్వు దొంగవి జగన్ అందుకే నిన్ను జగ్గుభాయ్ అంటాం అని ఎద్దేవా చేశారు. శివశివాని స్కూల్లో 10వ తరగతి పేపర్లు కొట్టేశావు కదా జగన్ అని వ్యంగ్యం ప్రదర్శించారు. నేను జగన్ అని ఏకవచనంలో పిలుస్తుంటే వైసీపీ నేతలు ఫీలవుతున్నారు మరి నన్ను దత్తపుత్రుడు, ప్యాకేజి స్టార్ అంటున్నప్పుడు ఏమయ్యారు? మీ నీతులు అప్పుడెందుకు చెప్పలేదు? అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుంటే నేను కూడా నోరు అదుపులో పెట్టుకుంటా అని స్పష్టం చేశారు. ప్రస్తుతం జగన్ నుంచి జగ్గుభాయ్ కి వచ్చాను ఇంకా మీరు నోరు జారితే జగ్గ అంటాను, ఆ తర్వాత ఏమని పిలుస్తానో తెలియదు అంటూ పవన్ వ్యాఖ్యానించారు. ఈ పెద్దమనిషి జగన్ అన్నవరంలో పురోహితులను వేలం వేశాడు. ఇతర మతాల్లో ఇలా వేలం వేస్తారా? కేవలం హిందూ ధర్మాన్నే ఎందుకు ఇలా చేస్తున్నారు? నిస్సందేహంగా ఇది హిందూ మతాన్ని దెబ్బతీయడమే.ఎక్కడైనా ఆలయాల్లో ప్రసాదాలు, శిరోముండనం, కొబ్బరికాయలు, చెప్పుల స్టాండ్ వేలం వేస్తారు ఇలా పురోహితులను వేలం వేయరు జగన్. ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యపై జనసేన పార్టీ కోర్టును ఆశ్రయిస్తుంది. అసలు, మేం ఎలా బతకాలో చెప్పేందుకు నువ్వెవడివి, నీ మంత్రులెవరు జగన్? కంకర కొనుక్కోవాలన్నా వైసీపీ ఎర్రిపప్పలకు డబ్బులు ఇవ్వాలా? ప్రస్తుతం మీరు నడుపుతున్న బైరైటిస్ గనులు బలిజలవి కావా వారి నుంచి మీరు లాక్కోలేదా? జగన్ నువ్వు దిశా యాప్ అంటుంటావు కదా నీ పాలనలో 3,378 మంది మహిళలు మానభంగాలకు గురయ్యారు తెలుసా? మిస్సింగ్ కేసుల వాళ్లు తిరిగొచ్చారని మీరు చెబుతున్నారు వాళ్లు ఎలాంటి పరిస్థితుల్లో తిరిగొచ్చారో కనుక్కున్నావా జగన్? అంటూ పవన్ కళ్యాణ్ ఫైర్ అయ్యారు.జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల ఏపీ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపడం తెలిసిందే. ఇప్పటికీ వైసీపీ మంత్రులు పవన్ పై దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ నేపథ్యంలో, తణుకు సభలో వాలంటీర్ల అంశాన్ని పవన్ కల్యాణ్ మరోసారి ప్రస్తావించారు. శివశ్రీ అనే వాలంటీర్ కన్నీళ్లు తమ జనవాణి కార్యక్రమానికి నాంది అని వెల్లడించారు. తానేమీ వాలంటీర్ల కడుపుకొట్టే వ్యక్తిని కానని, రూ.5 వేలకు ఇంకో రూ.5 వేలు కలిపి ఇచ్చే వ్యక్తినని చెప్పుకొచ్చారు. "వాలంటీర్స్ మీరు జగన్ వలన చాలా ఇబ్బంది పడతారు. మీకు తెలియకుండానే మీతో తప్పు చేయిస్తున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఒత్తిడికి లొంగి తప్పు చేశారు దాని ఫలితంగా జైలుకెళ్లారు. ఇప్పుడు కూడా మీతో అలాగే తప్పు చేయిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఒక శాఖ నుంచి మరో శాఖకు డేటా బదిలీ అవ్వాలంటే లిఖితపూర్వక ఉత్తర్వులు ఉంటాయని, మరి వాలంటీర్ల నుంచి డేటా పంపించడానికి ఏ లిఖితపూర్వక అనుమతి ఉందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. "గుర్తుంచుకోండి వాలంటీర్లూ రూ.164 రోజువారీ జీతంతో మీతో తప్పు చేయిస్తున్నారు. మీరు చేసే తప్పుకు బలయ్యేది మీరే" అని స్పష్టం చేశారు. "వాట్సాప్ గ్రూప్ లో ఉన్న డేటా ఎటు వెళుతోంది జగన్ వాలంటీర్ల వ్యవస్థకు అధిపతి ఎవరు నువ్వు నవ్వితే సరిపోదు జగన్ జవాబుదారీగా బాధ్యత వహించాల్సిందే. వాలంటీర్లు నీ పార్టీ కానప్పుడు వారితో ఎందుకు వైసీపీ కండువాలు వేయిస్తున్నావు?" అంటూ పవన్ కల్యాణ్ నిలదీశారు.

## ఏపీలో ఇసుక తవ్వకాలపై నిషేధం

ధర్మాసనం విచారణ జరిపింది. వాదోపవాదాలు విన్న తర్వాత ఎన్జీటీ తీర్పుపై స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఎన్జీటి తీర్పును సుప్రీంకోర్టు సమర్థిస్తూ, దాన్ని యథాతథంగా అమలు చేయాలని ఆదేశించింది.గతంలో ఏపీలో ఇసుక తవ్వకాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన ఎన్జీటీ.. బి2 కేటగిరీ ఇసుక రీచ్‌లలో పాక్షికంగా యంత్రాలతో ఇసుక త్వవకానికి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమని పేర్కొంది.

బి1, బి2 కేటగిరీల కింద ఇసుక తవ్వకాల కోసం ఇప్పటికే ఇచ్చిన అన్ని రకాల పర్యావరణ అనుమతులను సమీక్షించాలని ఆదేశాలు ఇచ్చింది. అలాగే రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ పర్యావరణ అనుమతులను తిరిగి పరిశీలించాలని అదేశించింది. దీంతోపాటు రాష్ట్రంలో ఇసుక రీచ్‌ల పరిధిలో పర్యావరణ విధ్వంసం పరిశీలన, అంచనా కోసం ఎన్జీటీ నిపుణుల కమిటీని కూడా నియమించింది. ఇసుక తవ్వకాలతో పర్యావరణానికి జరిగిన నష్టాన్ని గుర్తించాలని కూడా ఆదేశించింది. రివర్ బెడ్లు, నదీ తీరాల్లో భారీ యంత్రాలతో మైనింగ్ చేసుకోవచ్చంటూ అనుమతివ్వడంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ శాఖ కార్యదర్శిని ఆదేశించింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18 కోట్ల జరిమానా కూడా విధించింది. అయితే ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ జరిమానా చెల్లింపుపై స్టే ఇచ్చింది. కానీ ఇసుక తవ్వకాలు నిలిపేసింది.

## అనుకున్నది సాధించిన అజిత

ఇప్పించుకోగలిగారు. కొత్తగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి శాఖలను కేటాయిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్సీపీకి చెందిన కీలక నేత అజిత్ పవార్.. కొద్దిరోజుల కిందటే- పార్టీ ఫిరాయించిన విషయం తెలిసిందే. తన వర్గానికి చెందిన 35 మంది శాసన సభ్యులతో కలిసి ఆయన అధికార శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం)- బీజేపీ సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.

తమదే అసలైన ఎన్సీపీగా ప్రకటించుకున్నారు. ఆ వెంటనే ఉప ముఖ్యమంత్రిగానూ ప్రమాణ స్వీకారం చేశారు.అజిత్ పవార్‌తో పాటు ఛగన్ భుజ్‌బల్, ధనంజయ ముండే, హసన్ ముష్రీఫ్, దిలీప్ వల్సే పాటిల్, ధర్మారావ్ ఆత్మారామ్, ఆదితి తట్కరే, అనిల్ పాటిల్, సంజయ్ బన్సోడే.. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతా బాగానే ఉన్నప్పటికీ- శాఖల కేటాయింపు వద్ద ప్రతిష్ఠంభవన నెలకొంది.ప్రమాణ స్వీకారం చేసి.. రోజులు గడుస్తున్నప్పటికీ- కొత్త ముఖాలకు శాఖలను మాత్రం కేటాయించలేదు ఇన్నిరోజులు. కీలకమైన శాఖలు తమకు కావాలంటూ అజిత్ పవార్ వర్గం పట్టుబట్టడమే దీనికి ప్రధాన కారణం

. ప్రాధాన్యత లేని శాఖలను కేటాయించడాన్ని ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వచ్చారు. దీనితో శాఖల కేటాయింపు కొలిక్కి రాలేదు. శుక్రవారం ఆ వివాదం సమసిపోయింది. కొత్త మంత్రులకు శాఖలను కేటాయిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అజిత్ పవార్‌కు కీలకమైన ఆర్థికం- ప్రణాళికల మంత్రిత్వ శాఖను కేటాయించారు.

ఛగన్ భుజ్‌బల్‌కు ఆహారం- పౌరసరఫరాల శాఖ లభించింది. విపత్తు నిర్వహణ మంత్రిత్వ శాఖను అనిల్ పాటిల్‌కు అప్పగించారు.

## కాంగ్రెస్ నేతలు కరెంటు తీగలు పట్టుకోండి

బోరు బావుల వద్ద మీటర్ల పెడతామని మరొకరు మాట్లాడుతున్నారని తెలిపారు. ఇలాంటి మాటలు చెబుతూ కాంగ్రెస్ పార్టీ తన నిజ స్వరూపాన్ని బయట పెట్టుకుంటుందని రైతుల పట్ల హస్తం పట్ల కాంగ్రెస్ విధానం ఏంటో తెలిసిపోయిందన్నారు. తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతల తీరుపై మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు. బషీర్ బాగ్ కాల్పులకు సీఎం కేసీఆర్ కారణం అని అంటున్నారని మంత్రి హరీష్ రావు తెలిపారు. ఇంతకంటే పెద్ద జోక్ మరోటి ఉండదని.. తెలంగాణ ఉద్యమానికి దారి తీసిన కారణాలలో విద్యుత్ కూడా ఒకటి అని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు విపరీతంగా విద్యుత్ బిల్లులు పెంచితే దాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది ఒక్క కేసీఆర్ మాత్రేనని వివరించారు. బషీర్ బాగ్ కాల్పులు 2000వ సంవత్సరం ఆగస్టు 28వ తేదీన జరిగాయని.. ఆ సమయంలో ప్రభుత్వంలో కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ గా ఉన్నారని గుర్తు చేసారు. ప్రభుత్వంలో ఉన్నప్పటికీ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని అదే రోజు చంద్రబాబుకు సీఎం కేసీఆర్ లేఖ రాశారని పేర్కొన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేతలు నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ సమాజం సహించబోదని చెప్పారు. డిప్యూటీ స్పీకర్, కేంద్రమంత్రి పదవులను గడ్డిపోచలా వదిలేసిన నేత కేసీఆర్ అని పదవుల కోసం చొక్కాలు మార్చినట్లు పార్టీలు మారేవారు మీరంటూ కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వడం లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని లాగ్ బుక్కులు, పేపర్లు అంటూ ఏవేవో అంటున్నారని తెలిపారు. ఇదంతా మాట్లాడే బదులు కాంగ్రెస్ నేతలంతా వెళ్లి నేరుగా కెరంటు తీగలు పట్టుకుంటే విద్యుత్ వస్తుందో లేదో తెలుస్తుందన్నారు.

### రేవంత్ 'కరెంట్' కామెంట్లపై

## రంగంలోకి కాంగ్రెస్ హైకమాండ్

రాష్ట్ర వ్యాప్తంగా శ్రేణులు ఆందోళనలు చేశాయి. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వంటి నేతలు చేసిన వ్యాఖ్యలు పరిస్థితులను మరింత జటిలం చేశాయి. దీంతో హైకమాండ్ రంగంలోకి దిగకతప్పలేదు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమైనవని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జీ మాణిక్ రావు ఠాక్రే స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ అని అన్నారు. రేవంత్ వ్యాఖ్యలు వ్యక్తిగతంగానే తీసుకోవాలని, ఇందులో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. మ్యానిఫెస్టోలో పెట్టినవే తుది నిర్ణయాలని వివరించారు. దీంతో రేవంత్ రెడ్డి సెల్ఫ్ గోల్ చేసుకున్నారని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సీతక్క సీఎం అంటూ పార్టీలో అలజడి రేపిన రేవంత్ ఉచిత కరెంట్ గురించి మాట్లాడుతూ పార్టీకి ఇబ్బంది కలిగించారని భావిస్తున్నారు. దాంతో, ఈ ఎపిసోడ్ కు ఫుల్ స్టాప్ పెట్టేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి మరికొందరు పెద్దలు కూడా రంగంలోకి దిగనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## వైఎస్ అవినాష్ రెడ్డికి సీబీఐ కోర్టు సమన్లు

అలాగే ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని ఏ6గా, గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డిని ఏ7గా కూడా చేర్చింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అరెస్టు చేసిన ఏడుగురు నిందితుల్ని శుక్రవారం సీబీఐ కోర్టులో విచారణకు సీబీఐ హాజరుపర్చింది. దీంతో వీరందరికీ ఆగస్టు 14 వరకూ కోర్టు రిమాండ్ పొడిగించింది. వివేకా హత్య కేసులో నిందితులందరినీ తిరిగి ఆగస్టు 14న సీబీఐ కోర్టులో హాజరు పర్చాల్సి ఉంది. దీంతో ఇవాళ హాజరుపరిచిన ఏడుగురితో పాటు ఏ8గా ఉన్న అవినాష్ రెడ్డిని కూడా ఆరోజు హాజరయ్యేలా చూడాలని సీబీఐకి కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో అవినాష్ రెడ్డికి ప్రత్యేకంగా సమన్లు కూడా జారీ చేసింది. దీంతో ఆగస్టు 14న సీబీఐ కోర్టు చేపట్టే విచారణ కీలకంగా మారింది. ఆ రోజు సీబీఐ కోర్టు తీసుకునే నిర్ణయం ఆధారంగా సీబీఐ తదుపరి అడుగులు ఉండబోతున్నాయి.మరోవైపు ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ పై ఉన్న అవినాష్ రెడ్డి.. తొలిసారి సీబీఐ కోర్టు ముందు హాజరుకాబోతున్నారు. ఇప్పటివరకూ ఈ కేసులో అనుమానితుడిగా ఉంటూ సీబీఐ విచారణకు హాజరైన అవినాష్.. ఈసారి సీబీఐ కోర్టులో నిందితుడిగా హాజరుకాబోతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు సందర్భంగా సీబీఐకి కీలక ఆదేశాలు ఇచ్చింది. అవినాష్ ను అరెస్టు చేసినా పూచీకత్తుపై బెయిల్ ఇవ్వాలని సూచించింది. దీంతో సీబీఐ లాంఛనంగా అవినాష్ ను అరెస్టు చేసి బెయిల్ ఇచ్చింది.

## సుఖేష్‌కు కేటీఆర్ వార్నింగ్

తనకు వంద కోట్ల రూపాయలు, శంషాబాద్ దగ్గర విలువైన స్థలంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఎంపీ టికెట్ కూడా ఆఫర్ చేసినట్టు లేఖలో చెప్పుకొచ్చాడు. అంతేకాదు తమ మధ్యలో సుమారు 2 వేల కోట్ల లావాదేవీలు జరిగాయని కూడా చెప్పుకొచ్చాడు. కవిత, కేటీఆర్‌తో చేసిన 250 జీబీ చాటింగ్, కాల్ రికార్డింగ్స్‌కు సంబంధించిన ఆధారాలు తన దగ్గరున్నాయని సుఖేష్ చంద్రశేఖర్ పేర్కొన్నాడు.కాగా గతంలో కూడా ఇలాంటి లేఖలను సుఖేష్ విడుదల చేయగా అంతపెద్దగా పట్టించుకోలేదు. అయితే ఇప్పుడు మాత్రం ఈ లేఖపై మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఓ క్రిమినల్, ఫ్రాడ్ అయిన సుఖేష్ అనే వ్యక్తి తనపై హాస్యాస్పదమైన ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. సుఖేష్ చేసిన ఆరోపణలు మీడియా ద్వారానే తన దృష్టికి వచ్చాయని కేటీఆర్ తెలిపారు. అయితే ఈ సుఖేష్ ఎవరో తనకు తెలీదని కేటీఆర్ స్పష్టం చేశారు. సుఖేష్ చేస్తున్న నిరాధార ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు. అయితే ఇలాంటి నిరాధార ఆరోపణలను ప్రచురించే ముందు మీడియా కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని కేటీఆర్ సూచించారు.అయితే.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తానే స్వయంగా రూ.75 కోట్ల రూపాయలను 15 కిలోల నెయ్యి అనే కోడ్ లాంగ్వేజీలో హైదరాబాద్ బీఆర్ఎస్ భవన్‌లో ఓ వ్యక్తిని ఇచ్చానంటూ కీలక ఆరోపణలు చేశాడు సుఖేష్ చంద్రశేఖర్. అయితే కేవలం ఆరోపణలతో మాత్రమే సరిపెట్టకుండా కారు కలర్, నెంబర్‌తో పాటు ఆ వ్యక్తులను కోడ్ పదాలతో సంబోధిస్తూ చెప్పుకొచ్చాడు. అందుకు సంబంధించిన వాట్సప్ చాటింగ్‌లను కూడా అధికారులకు పంపించానని చెప్పుకొచ్చాడు. కొన్ని చాటింగ్‌లను కూడా సుఖేష్ బయటపెట్టాడు. ఈ క్రమంలో సుఖేష్ లేఖలపై ఇప్పటికే చర్చ జరుగుతుండగా ఇప్పుడు మరోసారి లేఖ విడుదల చేయటం దానిపై కేటీఆర్ స్పందించటం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## నింగిలోకి చంద్రయాన్ 3

ల్యాండర్, రోవర్, ప్రొపల్షన్ మాడ్యూల్ ఉన్నాయి. దీని బరువు దాదాపు 3,900 కేజీలు. ఆగస్టు 23 లేదా 24వ తేదీల్లో ఇది చంద్రుడి దక్షిణధృవంపై ల్యాండ్ అవుతుంది. చంద్రుడిపై మరిన్ని ప్రయోగాలు సాగించడానికి ఇస్రో దీన్ని ప్రయోగించింది. ఉపరితల వాతావరణం, చంద్రశిలలు, మట్టి నమూనాలను సేకరిస్తుంది. చంద్రుడి కక్ష్య నుంచి భూమి స్పెక్ట్రల్- పోలారిమెట్రిక్ కొలతలను అధ్యయనం చేయడానికి స్పెక్ట్రో-పోలరిమెట్రీ ఆఫ్ హాబిటబుల్ ప్లానెట్ ఎర్త్ (షేప్) పేలోడ్‌ను ఈ రాకెట్‌తో పాటు పంపించారు. ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్, ఆల్ఫా పార్టికల్ ఎక్స్ రే స్పెక్ట్రోమీటర్, లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పోక్ట్రోస్కోపీ.. వంటివి ఈ రాకెట్ పేలోడ్స్.గతంలో చేపట్టిన చంద్రయాన్ 2 విఫలమైన విషయం తెలిసిందే. ఇందులో భాగమైన విక్రమ్ ల్యాండర్.. చంద్రుడిపై అడుగు పెట్టలేకపోయింది. చిట్ట చివరి నిమిషంలో గతి తప్పింది. 2019 సెప్టెంబర్ 7వ తేదీన అర్ధరాత్రి దాటిన తరువాత 1:30 నుంచి 2:30 గంటల మధ్యలో చంద్రుడిపై దిగాల్సిన విక్రమ్ ల్యాండర్ నుంచి సంకేతాలు స్తంభించిపోయాయి. ఆ తరువాత అది క్రాష్ ల్యాండ్ అయింది. ఉత్తర ధృవం వైపు కూలింది.

చంద్రుడి ఉపరితలానికి సమీపించిన తరువాత ఇస్రో దాని వేగాన్ని నియంత్రించలేకపోయింది. ఫలితంగా శరవేగంతో అది ఉపరితలాన్ని ఢీకొట్టి.. ముక్కలైంది. చంద్రుడి ఉపరితలానికి 2.1 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న సమయంలో విక్రమ్ ల్యాండర్ నుంచి ఎలాంటి సంకేతాలు అందలేదు. దీనితో- ఈ ప్రయోగం విఫలమైనట్లు అప్పటి ఇస్రో ఛైర్మన్ శివన్ ప్రకటించారు. ఇప్పుడు తాజాగా చంద్రయాన్ 3 మిషన్ ను చేపట్టారు ఇస్రో శాస్త్రవేత్తలు. లాంచింగ్ వెహికల్ కోసం క్రయోజనిక్ ఇంజిన్ సీ-20ని వినియోగించారు. ల్యాండింగ్ సమయంలో చంద్రుడి ఉపరితలంపై దిగాల్సిన ల్యాండర్‌కు సంబంధించిన ఎలక్ట్రో మేగ్నటిక్ ఇంటర్‌ఫెరెన్స్/ఎలక్ట్రో మేగ్నటిక్ కాంపాటిబిలిటీ, రేడియో ఫ్రీక్వెన్సీ సిస్టమ్, ఆటో కాంపాబిలిటీ టెస్ట్, యాంటెన్నా పోలరైజేషన్, ల్యాండర్, దానికి అమర్చిన రోవర్ అన్ని సవ్యంగా పని చేయాల్సి ఉంటుంది.

## తెలంగాణ ఎన్నికలకు ఊపందుకున్న ఏర్పాట్లు

పరిశీలించి ఖరారు చేసిన అనంతరం భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. భారత ఎన్నికల సంఘం నుంచి అందిన ఆదేశాల మేరకు తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారుల నియామకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి మెమో జారీ చేశారు సీఈవో తెలంగాణ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చాలా అసెంబ్లీ నియోజకవర్గాలకు రెవెన్యూ డివిజనల్ అధికారులను రిటర్నింగ్ అధికారులుగా నియమించనున్నారు. దీంతోపాటు మున్సిపల్ కార్పొరేషన్ కోఆర్డినేటింగ్ అధికారి బాధ్యతను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జోనల్ కమిషనర్లకు అప్పగించారు.కొన్ని జిల్లాలకు సంబంధించి అదనపు కలెక్టర్లకు రిటర్నింగ్ అధికారుల బాధ్యతలు అప్పగించారు. అంతేకాకుండా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో డివిజన్ల వారీగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకానికి కూడా ఆమోదం లభించింది. మెజారిటీ తహసీల్దార్లు ఏఆర్ఓలుగా నియమిస్తారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు మున్సిపల్ అధికారులను నియమిస్తారు.తెలంగాణలో ఎన్నికల ప్రక్రియను సజావుగా మరియు సమర్థవంతంగా నిర్వహించడం లక్ష్యంగా ఎన్నికల కమిషన్ ఈ ఖచ్చితమైన నియామక ప్రక్రియ చేపట్టింది. నియమించబడిన అధికారులు తమ తమ నియోజకవర్గాల్లో ఎన్నికలను పర్యవేక్షించడంలో, నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారు. అక్టోబర్‌లో తెలంగాణ ఎన్నికలకు షెడ్యూల్ జారీ అయ్యే అవకాశం ఉంది. డిసెంబర్ మొదటి వారంలో పోలింగ్ ఉంటుందని అంచనా వేస్తున్నారు.

### నేడు కేబీఆర్ కన్వెన్షన్‌లో

## బీసీ రాజకీయ ప్లీనరీ సభ

- ఓ బీసీ, ఇకనైనా మేలుకో నీ రాజ్యం ఏలుకో
- పిలుపునిచ్చిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం
- ప్రతీ ఇంటి నుంచి ఓ బీసీ బిడ్డ తరలిరావాలన్న మణిమంజరి



తార్నాక (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహానగరంలో శనివారం ఉదయం 10 గంటలకు బీసీ రాజకీయ ప్లీనరీ ప్రారంభం కానుంది. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మణిమంజరి సాగర్ వెల్లడించారు. ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో బీసీ మహిళలు అంతా కదం తొక్కాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే సికింద్రాబాద్ భౌద్ధానగర్ పరిధిలో బీసీ మహిళలతో సమావేశం నిర్వహించారు. అనంతరం రాజకీయ ప్లీనరికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ప్రతి ఇంటి నుంచి ఓ బీసీ బిడ్డ సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఎల్ బీ నగర్ పరిధిలోని మన్సూరాబాద్ లోని కేబీఆర్ కన్వెన్షన్ వేదికగా ఉదయం 15 గంటల నుంచి బీసీల రాజకీయ ప్లీనరిని హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంజరి విజ్ఞప్తి చేశారు. మెమెంతో మాకంతా అని ప్రతి బీసీకి అవగాహన కలగాలని ఆమె ఆకాంక్షించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరగనున్న ఈ బీసీ పొలిటికల్ ప్లీనరీలో బీసీల రాజకీయ భవిష్యత్ పై చర్చించనున్నట్లు మణిమంజరి వెల్లడించారు. కార్యక్రమంలో బీసీ సంఘం మహిళా నేతలు పాల్గొన్నారు.

## సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే

- ఎలెక్షన్లు దగ్గర పడుతుండడంతో,పాదయాత్ర పేరుతో జనాలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే

ఉప్పల్ నియోజకవర్గంలో ఎక్కడా అగుపడని అభివృద్ధి

- డబ్బా కొట్టుకు తిరుగుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి :ఆర్ ఎల్ ఆర్




కాప్రా (ప్రశ్న న్యూస్) గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా డివిజన్లో అభివృద్ధి పనులు చేపట్టకుండా రాబోయే నాలుగు నెలలు ఎన్నికలు ఉన్న సందర్భంగా కాలనీలో సందర్శిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని తిరుగుతూ ప్రజలను మోసంచేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డని విమర్శించారు ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి,కాప్రాలో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ . కాప్రా డివిజన్ లోని పలు కాలనీల్లోడ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక చెరువుగా మారిన మురికినీరు,తద్వారా మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఎక్కడి సమస్యలు అక్కడే నియోజకవర్గ స్థాయిలో వదిలేసి, అభివృద్ధిలో మేమే ముందు ఉన్నామని డబ్బా కొట్టుకుంటూ తిరుగుతున్న ఈ ఎమ్మెల్యేని కార్పొరేటర్ ని రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని,రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డి గూడ స్మశాన వాటికలో స్నానం చేయడానికి స్నానపు గదులు లేక మరియు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు.స్మశాన వాటిక సుందరీకరణలు మరియు చెరువుల సుందరీకరణ అన్నఈబిఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి చేసిందో ఉప్పల్ నియోజకవర్గంలో చూపించాలన్న రాగిడి లక్ష్మరెడ్డకాప్రా డివిజన్లో డంపింగ్ యార్డ్ లో డంపింగ్ వ్యవస్థ వల్ల చుట్టూ ఉన్న కాలనీవాసులు దుర్వాసనతో మరియు అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ సతమతమవుతున్నారు దాని చుట్టూ ప్రహరీ గోడ లేక ఎలాంటి ప్రామాణికలు పాటించకుండా నిత్యం డంపింగ్ చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న పట్టించుకోని ఎమ్మెల్యే మరియు స్థానిక కార్పొరేటర్. సుందరీకరణకు నోచుకోని కాప్రా చెరువు ఆత్మహత్యలకు నిలియంగా మారి ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు

చుట్టూ కనీసం ఫెన్సింగ్ కూడా లేకుండా అద్వాన స్థితిలో చెరువు పరిస్థితి.ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని చెప్పుకు తిరుగుతున్న ఈ ఎమ్మెల్యే ప్రజాక్షేత్రంలోకి వెళ్లడానికి పోలీస్ సెక్యూరిటీ ఎందుకు పెట్టుకున్నారని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలోరాఘవరెడ్డి, అంజిరెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆడేపు శ్రీనివాస్ నాగ శేషు, పెద్ది శ్రీనివాస్, హెచ్ బి కాలనీ కంటెస్టెంట్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య,సందీప్ గౌడ్, హీరలల్, సింగ%శీ% కృష్ణ, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కప్పర సాయి గౌడ్, బాలరాజ్ గౌడ్, వెంకట్ గౌడ్, ముస్తాక్, ఖదీర్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనారిటీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, పవన్, అజయ్, సన్నీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ ధర్నాలు కలిసి రాలేదా.?

- కాంగ్రెస్ పై ప్రజలల్లో వ్యతిరేఖత పెంచేందుకే కరెంట్ ధర్నాలు
- పాలకులే ధర్న చేయడంతో ప్రజల ఇబ్బందులకు ఎవరు భాద్యులు
- ప్రధాన రహదారులను దిగ్భందించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వానికి సమంజసమేనా.?
- ప్రజల కష్టాలు పట్టని పాలకులు బూటకపు ధర్నాలు చేయడం సమర్థనీయమేనా.?
- కరెంట్ ధర్నా విజయవంతం కాక పోవడం ప్రభుత్వంపై ప్రజల్లో పేరుకుపోయిన వ్యతిరేకతే కారణమా.?
- ఆశించిన స్థాయిలో మీడియా కవరేజ్ లేకపోవడంతో ఖంగుతిన్న గులాభి పార్టీ నాయకులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ అంశంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద రాజకీయ దుమారం రేపిన నేపథ్యంలో ఆ వ్యాఖ్యలను తమకు అనుకూలంగా మార్చుకుని కాంగ్రెస్ పై ప్రజలలోను వ్యతిరేకత పెంచే విధంగా చేయాలనే వ్యూహంతో బీఆర్ఎస్ పార్టీ రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిచ్చింది. ఈ నేపద్యంలో అన్ని నియోజకవర్గాల్లో ఈ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ పిలుపునివ్వడంతో, దానికి తగ్గట్లుగానే ఎక్కడికక్కడ ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అయితే ఆశించిన స్థాయిలో ఈ కార్యక్రమం విజయవంతం కాలేదనే అభిప్రాయం బి.ఆర్.ఎస్ అగ్రనేతలలో కలవరం పుట్టిస్తుంది.

దీనికి తోడు మీడియా కవరేజ్ కూడా పెద్దగా జరగలేదనేది విస్మయం కలిగిస్తుంది. అయితే గతంలో మాదిరిగా ఈ కార్యక్రమం ఎందుకు విజయవంతం కాలేదనే అభిప్రాయంతో బీఆర్ఎస్ అగ్ర నేతలు సమాలోచనలు చేసుకుంటున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే గట్టి ఎక్కిస్తాయని బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఆశలు పెట్టుకున్నారు. కాని అనూహ్యంగా కాంగ్రెస్ బలం పెంచుకోవడం, చేరికలతో మంచి ఊపు మీద ఉండడంతో, రేవంత్ చేసిన ఉచిత కరెంట్ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్నారు. దీని ద్వారా రైతుల్లో సెంటిమెంటును రగిలించి రాజకీయంగా మైలేజ్ పొందాలనే ఆలోచనతో బీఆర్ఎస్ ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టగా సగం మంది మంత్రులు పాల్గొనకపోవడం, హైదరాబాదులోనే వీరంతా ఉండిపోవడంతో, జిల్లాలోని నేతలు ఉత్సాహంగా ఈ కార్యక్రమాలను నిర్వహించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదిలా ఉంటే హైదరాబాదులో జరిగిన ఆందోళన కార్యక్రమానికి మీడియా కవరేజ్ లభించినను జిల్లాల్లో జరిగిన కార్యక్రమాలకు పెద్దగా మీడియా ఫోకస్ లేకపోవడానికి కారణాలు ఏమి, మీడియా వైఖరిలో ఎందుకు మార్పు వచ్చిందనే అనే విషయాల పైన బీఆర్ఎస్ నాయకత్వం దృష్టి సారించింది.

ఇక ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే దానం నాగేందర్ విద్యుత్ సౌధ ముందు చేసిన ధర్నాకు భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరుకాగా, కవిత మాట్లాడిన సమయంలో మీడియా లైవ్ కవరేజ్ ఇచ్చినా మిగిలిన కార్యక్రమాన్ని పట్టించుకోకపోవడం వంటి విషయాలపైన బీఆర్ఎస్ విశ్లేషణ చేసుకుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైనా మొత్తంగా అనుకున్న స్థాయిలో అయితే ఈ కార్యక్రమం విజయవంతం కాలేదు అనే అభిప్రాయం పార్టీ అగ్ర నేతలను కలవరానికి గురిచేస్తుంది.

# చికెన్ కర్రీలో మిక్సీ బ్లేడ్

- ఈసీఐఎల్ చౌరస్తా నాగభూషణం మెస్ నిర్వాహకం
- నిద్ర అవస్థలు ఫుడ్ ఇన్స్పెక్టర్లు శానిటేషన్ అధికారులు
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెసులు, హెూటల్లు,
- బిర్యాని సెంటర్లు, కర్రీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు
- అధికారుల దాడులు లేవు, నెల నెల మామూళ్లు అంతే



కాప్రా (ప్రశ్నన్యూస్) కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధి ఈసిఐఎల్ చౌరస్తాలోని నాగభూషణం మెస్ లో తినడానికి వెళ్లిన సాయినాథ్ అనే వ్యక్తికీ చికెన్ తింటుండగా అందులో మిక్సీ బ్లేడ్ రావడంతో అవాక్కైన కస్టమర్ఇదేంటని హెూటల్ యజమానిని కస్టమర్ ప్రశ్నించగా తప్పుగా బావించకపోగా యజమాని కస్టమర్ పై దురుసుగా ప్రవర్తించడంతో పాటు ఏమిచేసుకుంటావో చేసుకో అని అనడంతో కొద్ది సేపు వాగ్వివివాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలిసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం సాయినాథ్ మెస్ ఓనర్ పై పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# కలెక్టర్‌సార్ ఆక్రమణపై చర్యలు తీసుకోరా.?

- కబ్జాలను ప్రోత్సహిస్తున్న శంషాబాద్ మండల్ తహసిల్దార్
- నిబంధనలకు పాతర,కబ్జాల జాతర
- తాసిల్దార్, రెవెన్యూ అండ దండలతో ప్రభుత్వ భూమి ఆక్రమణ
- ఆక్రమణ భూమిని అడిగేది.. ఎవరు ఆపేదెవరు.?
- యథేచ్ఛగా సర్కారు భూములు ఆక్రమణ
- అడ్డదిడ్డంగా కబ్జా చేసిన భూఅక్రమణదారులు
- కళ్లప్పగించి చూస్తున్న రెవిన్యూ అధికారులు
- అయోమయంలో స్థానికులు





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి గ్రామంలో రోజు రోజుకి భూముల ధరలు ఏకంగా ఆకాశానికి తాకుతున్నాయి. తహసిల్దార్ నిర్లక్ష్యంతోప్రభుత్వ భూముల ఆక్రమణలు, కబ్జాలకు శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంఅనువుగా మారింది. స్థానికంగా పలుకుబడి కలిగిన అక్రమార్కులు యదేచ్ఛగా కోట్లు విలువచేసే సర్కారు భూములను ఆక్రమించుకుని కోట్లు గడిస్తున్నారు. కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జారాయుళ్ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా రెవిన్యూ అధికారులు తమకేమీ పట్టనట్టు మిన్నకుండిపోవడం విమర్శలకు తావిస్తోంది. అక్రమదారులు ముందుగానే రెవెన్యూ అధికారులతో ఎమ్మార్వోతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని అక్రమాలకు పాల్పడుతుంటే ఫిర్యాదులు అందిన ఎమ్మార్వో స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం చట్టం చేస్తున్నారు. శంషాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ స్థలం పూర్తిగా ఆక్రమణకు గురవుతుందని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష నాయకులు ఆరోపించిన ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా చర్యలు తీసుకున్న పాపాన పోలేదు అంటే ఎంత స్థాయిలో లంచాలు తీసుకుంటున్నారు అర్థం చేసుకోవస్తు పరిస్థితి.భూ ఆక్రమణ జరిగిందని తెలిసినప్పటికీ ఎమ్మార్వో,రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టకపోవడం వెనుక తాసిల్దార్, రెవెన్యూసిబ్బంది అమ్యామ్యాలకు తలోగి సర్కారు భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు.ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం వారికి తొత్తుగా మారుతున్నదనే ఆరోపణలు వస్తున్నాయి. శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో107సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఈ ఆక్రమణ వెలుగు చూసింది. జిల్లా కలెక్టర్ ఈ ఆక్రమణకు గురైన కోట్ల రూపాయల వచ్చేసే సర్కారు భూమికి విముక్తి కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆక్రమణదారికి వత్తాసు పలుకుతున్న రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

## - అమెరికా సెనెట్ కమిటీ తీర్మానం

- మోదీ అమెరికా పర్యటన తర్వాత అమెరికా కీలక తీర్మానం
- పూర్తి ఓటింగ్ కోసం సెనేట్ ఫ్లోర్ కు తీర్మానం
- అరుణాచల్ ప్రదేశ్ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగమన్న సెనేటర్ మెర్క్లీ



**అమెరికా (ప్రశ్న న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక అమెరికా పర్యటన తర్వాత మన దేశానికి అనుకూలంగా అమెరికా కాంగ్రెస్ సెనేటోరియల్ కమిటీ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. అరుణాచల్ ప్రదేశ్ ను భారత్ అంతర్భాగంగా గుర్తిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని సెనేటర్లు జెఫ్ మెర్క్లీ, బిల్ హాగెర్టీ, టిమ్ కైన్, క్రిస్ వాన్ హొలెన్ గురువారం ప్రవేశపెట్టారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, భారతదేశంలోని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి మధ్య అంతర్జాతీయ సరిహద్దుగా మెక్‌మాన్ రేఖను యునైటెడ్ స్టేట్స్ గుర్తిస్తుందని తీర్మానం పేర్కొంది. ఇప్పుడీ తీర్మానం పూర్తి ఓటింగ్ కోసం సెనెట్ ఫ్లోర్ కు వెళుతుంది. అరుణాచల్ ను భారత్ లో అంతర్భాగంగా చూడడంతో పాటు ఒకే రకమైన అభిప్రాయాలు కలిగిన భాగస్వాములతో సహకారాన్ని పెంపొందించుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు ఆ తీర్మానం పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్ ను చైనా దక్షిణ టిబెట్ గా పిలుస్తోంది.

భారత ప్రభుత్వం దీనిని వ్యతిరేకిస్తోంది. ఆ రాష్ట్రంతో భారత్ కు విడదీయరాని బంధం ఉందని, ఇది తమ దేశ అంతర్భాగమని భారత్ చెబుతోంది. ఇక ఇప్పుడీ తీర్మానం అరుణాచల్ ప్రదేశ్.. రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగమని ధ్రువీకరిస్తోందని, కానీ చైనాలో భాగం కాదని సెనేటర్ మెర్క్లీ అన్నారు. ఈ ప్రాంతానికి మరింత మద్దతు, సహాయాన్ని అందించడానికి అమెరికా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. చైనా విస్తరణ వ్యూహానికి వ్యతిరేకంగా భారత్ సహా వ్యూహాత్మక భాగస్వాములకు అండగా ఉంటామని హాగెర్టీ తెలిపారు. భారత్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇండో - పసిఫిక్ కు యునైటెడ్ స్టేట్స్ మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిలబడుతుందని సెనేటర్ కార్నిన్ అన్నారు. భారత రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ ను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగంగా అమెరికా గుర్తిస్తోందని చెప్పారు. ఈ తీర్మానాన్ని ఆలస్యం లేకుండా ఆమోదించాలని సహ సెనేటర్లకు విజ్ఞప్తి చేశారు.

# గోదావరి బోర్డుపై ఎన్జీటీ ఫైర్

## - ఉత్తర్వులు ఇచ్చినా పనుల కొనసాగింపు ఏంటని ప్రశ్న




**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పికీ తెలంగాణ ప్రభుత్వం సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులు కొనసాగించడాన్ని చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్ వ్యతిరేకించింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, గోదావరి నది నిర్వహణ బోర్డులతో కూడిన సంయుక్త కమిటీ నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపింది. అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వంపై చర్యలు తీసుకునే అధికారం తమకు లేదని బీఆర్ఎంబీ కౌంటర్ దాఖలు చేయడాన్ని తప్పు పట్టింది. గోదావరి జలాల పంపిణీపై అధికారం ఉన్న జీఆర్ఎంబీ, ఆ జలాల ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మిస్తే.. తమకు సంబంధం లేదనడం ఆశ్చర్యం కల్గిస్తోందని చెప్పింది. అలాంటి అధికారం లేనప్పుడు 2021లో డీపీఆర్, అనుమతులు లేకుండా పనులు కొనసాగించరాదంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీలుసు ఎలా జారీ చేసిందని ప్రశ్నించారు. కౌంటర్ దాఖలు చేసిన జీఆర్ఎంబీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుకు జీఆర్ఎంబీ విధులు, అధికారాలు తెలుసా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. బోర్డు కార్యదర్శి నుంచి ఆ వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నామని స్పష్టం చేశారు.

### అనుమతులు లేకుండా పనులు కొనసాగించడం ఉత్తర్వుల ఉల్లంఘనే

మార్చి 24వ తేదీ నుంచి జూన్ 28 వరకు కేవలం అక్కడ ఉన్న యంత్రాలు, షట్టర్లు, తొలగిస్తున్నామని మాత్రమే తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అక్కడ పనులకు సంబంధించిన రిజిస్టర్లు పెట్టలేదని వివరించింది. అక్కడ ఎలాంటి రికార్డులు లేకుండా, అనుమతులు లేకుండా పనులు చేస్తున్నట్లు కనిపిస్తోందని వెల్లడించింది. ఒకవేళ ఏవైనా షట్టర్ల తొలగింపు వంటి పనులు చేపట్టాలనుకుంటే ట్రిబ్యునల్ అనుమతి అవసరం అని అనుమతి లేకుండా పనులు కొనసాగించడం ఉత్తర్వుల ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది.

### అనుమతులు ఉన్నాయంటున్న తెలంగాణ సర్కారు

పర్యావరణ అనుమతులు లేకుండా సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్టు పనులను కొనసాగించరాదంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం పనులు కొనసాగిస్తోందని టి నరేష్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఎన్జీటీ బుధవారం విచారణ చేపట్టింది. ఆయా ఉత్తర్వులు గురువారం అందుబాటులోకి వస్తాయని వెల్లడించింది. బుధవారం జరిగిన విచారణలో తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రధాన ప్రాజెక్టు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులకు పర్యావరణ అనుమతులు ఉన్నాయని చెప్పారు. దీని విస్తరణలో భాగంగానే సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్టు పనులను చేపట్టామని అయినా విస్తరణకు అనుమతులు కోరుతూ దరఖాస్తు చేశామని వివరించారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులను ఉల్లఘించలేదని చెప్పారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు డీపీఆర్ సమర్పించాలని, అనుమతులు వచ్చే వరకూ పనులు చేపట్టరాదంటూ 2021 డిసెంబర్ లో తెలంగాణకు లేఖ రాసినట్లు జీఆర్ఎంబీ దాఖలు చేసిన కౌంటర్ లో పేర్కొంది.

### మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయి

ఈ ఏడాది మార్చిలో అందిన డీపీఆర్ ను కేంద్ర జలసంఘానికి పంపినట్లు తెలిపింది. అయినా పనులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని.. దానిపై చర్య తీసుకునే అధికారం తమకు లేదని వెల్లడించింది. ఈ కౌంటర్ ను పరిశీలించిన ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. గోదావరి జలాలపై అధికారం ఉన్న బోర్డుకు.. అనుమతుల్లేని నిర్మాణాలు చేపడుతున్న రాష్ట్రంపై చర్య తీసుకునే అధికారం లేదన్న సమాచారం సహేతుకుంగా లేదని స్పష్టం చేసింది. సంయుక్త కమిటీలో సభ్యుడిగా ఉన్న ఎస్ఈ కె. ప్రసాద్ ప్రాజెక్టును సందర్శించి దాని ప్రస్తావన లేకుండా తప్పించుకునేలా కౌంటర్ సమర్పించడం సరికాదని వివరించింది. అక్కడ పనులు చేస్తున్న విషయం స్పష్టం అవుతోందని తెలిపింది. ఈ ఉల్లంఘనలపై పర్యావరణ మంత్రిత్వ శాఖ జీఆర్ఎంబీలు ఏం చర్యలు తీసుకున్నాయన్న విషయంపై నివేదిక సమర్పించే వరకూ వేచి చూస్తామని వ్యాఖ్యానించింది. తదుపరి ఉత్తర్వులు వెలువరించే వరకూ నిర్మాణాలను కొనసాగించరాదని చెప్పింది. అలాగే అప్పటి వరకు మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయంటూ విచారణను ఆగస్టు 17వ తేదీకి వాయిదా వేసింది.

# శభాష్.. హిమాన్ష్..

## తాతకు, తండ్రికి బుద్ధి చెప్పావు

- కేటీఆర్ తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియక పరేషాన్‌లో ఉన్నారు
- కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ (ప్రశ్న న్యూస్):** కరెంట్ 11 గంటల కన్నా ఎక్కువ రావడం లేదని తాను చెప్పడంతోనే నల్గొండ జిల్లాలోని 350 సబ్ స్టేషన్లలో లాగ్ బుక్స్ గుంజుకెళ్లారని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన నల్గొండలో మీడియా తో మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియక పరేషాన్‌లో ఉన్నారని, 24 గంటల కరెంటు ఇవ్వడం కేటీఆర్‌కు చేత కాదని.. కనీసం ప్రభుత్వ విద్యాసంస్థల్లోనైనా బాత్రూమ్స్ బాగు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా హిమాన్ష్ శభాష్..

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588